# శివమెత్తిన మల్లన్న క్షేత్రం



16లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 14, జనవరి 2025 | 16 పేజీలు


# సంక్రాంతి మధురాలు ... తీపి జ్ఞాపకాలు..



హన్మకొండ బ్యూరో. పభాత వార్త: పల్లె ప్రజలు ఆనందోత్సవాలతో 3 రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి. ఇది ధనుర్మాసంలో వస్తుంది. అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే, సంక్రాంతి మాత్రం సూర్యగమనం ఆధారంగా జరుపుకుంటాం. సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణాయనం పూర్తి చేసుకొని ఉత్తరాయణంలోకి ప్రవేశించేటప్పు డు ఈ పండుగను జరుపుకుంటాం. అనగా మకర రాశిలోకి ప్రవేశించటం జరుగుతుంది. సంక్రాంతి ఉత్సవాలను కొందరు నెలరోజులపాటు జరుపుకుంటారు.

2 లో..



2 లో..

## అమాత్యులారా..
# ఏంటీ గోస..

పండగ పూట ఇంటికి ఎట్లా పోయేదని ప్రజల ప్రశ్నలు...

ఓవర్ లోడ్ ఇసుక లారీలతో రహదారి చిద్రం...

ప్రభుత్వానికి ప్రయాణికుల ప్రాణాలపై పట్టింపు లేదా..

ఈ రహదారులపై ప్రయాణం ఎట్లా చేసేదని ప్రజల ఆవేదన...

రహదారుల నిర్మాణాలలో నాణ్యత లేదని ప్రజల ఆరోపణలు..

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త : పండగ పూట పట్నం వదిలి సొంతూరు బాట పట్టిన ప్రయాణికుల పాలిట ములుగు జిల్లాలో అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలు గుడిబండలా మారాయి.ప్రాణ సంకటంగా మారిన ప్రయాణం ప్రయాసతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.సంక్రాంతి పండగ పూట సుదూర ప్రాంతాల నుండి తమ ఆత్మీయులను కలవడానికి సొంత ఊళ్ళకి వస్తున్నవారికి నరకయాతన తప్పటం లేదు.ఏ నోట విన్నా అధికారుల, పాలకుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతున్న మాటే వినిపిస్తుంది.ఇసుక దందా మాఫియాతో అయిన వారు అంటకాగుతున్న వైనంపై బహిరంగంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## తాడ్వాయి రోడ్డుకు
# ఇప్పట్లో మోక్షం కలిగేనా?



16లో..

ఇసుక లారీలతో పాడైనరోడ్డు

డోజర్‌తో చదును చేయించిన కాంట్రాక్టర్

మండల ప్రజల్లో సన్నగిల్లిన ఆశలు




# సంక్రాంతి మధురాలు .. తీపి జ్ఞాపకాలు..

మొదటిపేజీ తరువాయి

దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ 3 రోజులను భోగి, మకర సంక్రాంతి, కనుమ పేర్లతో పిలుస్తారు.

### సంక్రాంతి పండుగ మూడు రోజులు

### 1. మొదటి రోజు ( భోగి ) :

భోగి అనే పదం భుజ్ అనే సంస్క ృత పదం నుండి వచ్చింది. ఆ రోజున తెల్లవారు జామున భోగి మంటలు వేస్తారు. శీతాకాలంలో పేరుకున్న చెత్తను అగ్ని లో కాల్చేవేయటమే భోగి. ఇలా చేయటం వల్ల దురదృష్టాలు తొలగిపోతాయని నమ్మ కం. సంక్రాంతిలో నెల రోజుల నుండి చేసిన గొబ్బె మ్మ లను పిడకలు చేసి భోగి మంటలలో వేస్తారు. రంగు రంగుల ముగ్గులు వేయటం, పాలు పొంగించడం చేస్తారు. సాయంత్రం బొమ్మ ల కొలువులు పెడతారు. చిన్న పిల్లలకు రేగుపండ్లు, పూలను తలపై పోస్తారు. ఇలా చేయటాన్ని భోగిపండ్లు పోయటం అని అంటారు.

ఇది రైతులకు పంటలు చేతికి వచ్చే సమయం కాబట్టి తమను భోగ భాగ్యాలతో ఎప్ప టికీ ఇలాగే ఉంచమని కోరుకుంటూ ధాన్యం, పాలు కలిపి వండిన నైవేద్యంతో ఇంద్రుణ్ణి, విష్ణువుని పూజిస్తారు.

### 2. రెండవ రోజు ( మకర సంక్రాంతి ) :

క్రాంతి అనే పదానికి సంస్క ృతంలో ముందుకు జరగటం అని అర్థం. సూర్యుడు మకర రాశిలోకి కదలటం వల్ల మకర సంక్రాంతి అని పిలుస్తారు. అయ్యప్ప దీక్ష చేసేవారు 40 రోజుల తరువాత అయ్యప్పను, మకర జ్యోతిని కూడా ఈ రోజే దర్శించుకుంటారు. ఈ రోజు గాలి పాటలు ఎగుర వేయటం, పందాలు కాయటం చేస్తారు. ఆడవారు ముగ్గులు వేయటం, ముగ్గుల పోటీలు జరుపుకోవటం చేస్తారు. ఈ పండుగరోజు ధాన్యం, వస్త్రాలు, నువ్వులు, దుంపలు, చెరుకు దానం చేస్తారు. స్త్రీలు పసుపు, కుంకుమ, నువ్వుల వంటలు, వస్త్రాలు, వెన్న ఇతరులకు ఇవ్వటం ద్వా రా సకల సంపదలు పొందుతారని వారి నమ్మ కం.

### 3. మూడవ రోజు ( కనుమ ) :

ఇది సంక్రాంతి చివరి రోజు, నెల రోజుల సంక్రాంతి ఉత్స వాలు ఈ రోజుతో ముగుస్తాయి. ఈ రోజున పశువులను లక్ష్మి స్వరూపాలుగా భావించి, అందంగా అలంకరించి పూజిస్తారు. ఇలా చేయటం వాళ్ళ ఇంట్లో సంపదలు వృద్ధి చెందుతాయని నమ్మ కం. ఎద్దుల పందాలు, కోడి పందాలు కూడా ఈ రోజున నిర్వహిస్తారు. సంక్రాంతిని సాగనంపడానికి ఈ రోజున రథం ముగ్గులు కూడా వేస్తారు. ఈ రోజుతో సంక్రాంతి ముగుస్తుంది.

## అలరించిన ముగ్గుల పోటీలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగ సందర్భంగా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో యువ నాయకుడు ఆవారి చందు ఆధ్వర్యంలో గ్రామ ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రమ్య నాగేంద్ర, జమునారాణి హాజరయ్యారు పోటీలలో గెలుపొందిన ఆడపడుచులకు బహుమతులు అందజేశారు. మొదటి ,రెండవ బహుమతులు పట్టుచీరలు మూడో బహుమతిగా ప్రెషర్ కుక్కర్ ల ను గెలుపొందిన వారికి అందించారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువతులకు పార్టిసిపేషన్ బహుమతులు అందించారు. యువతులు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన అవారి చెందును అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ సంస్క ృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని వాటిని కాపాడుకుంటూ తెలంగాణ సంస్క ృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ గొయ్యిలో పడి మహిళకు తీవ్ర గాయాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని లంబాడిపల్లి గ్రామానికి చెందిన జీల కేతవ్వ అను మహిళ తన కుమారుడితో కలిసి ద్విచక్ర వాహనంపై పండగపూట తల్లిగారింటికి బొమ్మనపల్లి గ్రామానికి పోయి తిరిగి ఇంటికి వస్తుండగా సుందరగిరిలో రోడ్డుపై ఉన్న మిషన్ భగీరథ గొయ్యి పక్కన అడ్డుగా పెట్టిన బండ రాయి తట్టుకొని కింద పడటంతో తీవ్ర గాయాలైనట్లు వారు తెలిపారు. ఈ ప్రమాదంలో కేతవ్వ రెండు కాళ్ళు విరగడంతో 108 సహాయంతో కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. రోడ్డుకు అతి సమీపంలో మిషన్ భగీరథ లీకేజీ వలన మరామ్మత్తు పనులు సకాలంలో చేయకపోవడం పైగా అడ్డుగా రాయిని పెట్టడం అది చీకటి సమయంలో కనిపించకపోవడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. రోడ్డుకు ఇవతలి వైపు కూడా మిషన్ భగీరథ మరో లీకేజీ మరామ్మత్తు చేసి పూర్తి స్థాయిలో పూడ్చకుండా వదిలి వేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో తరుచు మిషన్ భగీరథ లీకేజీలతో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో భోగి మంటలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని వాకర్స్ ఆధ్వర్యంలో భోగిమంటల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భోగిమంటలు వేసి ఆ మంటల చుట్టూ వాకర్స్ నృత్యాలు చేశారు. ఒకరికొకరు భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు రమేష్, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, భూసారపు శంకర్, ప్రభాకర్ రెడ్డి, ప్రతాప శ్రీనివాస్, విద్యానంద్, జన్నయ్య, రమేష్, కుమార్, రవీందర్, ప్రతాప రమేష్, ప్రకాష్, భాస్కర్, సదానందం, వెంకట్ రాజం, కొలిపాక శ్రీనివాస్, దశరథం పాల్గొన్నారు.

## శివ మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

పెగడపల్లి , ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శివ మార్కండేయ ఆలయంలో సోమవారం పౌర్ణమి పర్వదినం సందర్భంగా మార్కండేయ స్వామికి విశేషార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలను వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సత్యనారాయణ స్వామి విగ్రహాన్ని ఉంచి సామూహిక పారాయణం మధ్య పూజలను దంపతులు భక్తిశ్రద్ధలతో చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ముత్తైదులకు పసుపు, కుంకుమలను అందించారు. పూజల అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గాజుల నర్స య్య, ప్రధాన కార్యదర్శి బోగ గంగాధర్, సంఘ నాయకులు మల్లేశం, భోగ రవి, భోగ అశోక్, మండల పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు భోగ భూమయ్య,, ఆలయ అర్చకులు గుండి రాజు శర్మ, గుండి అరుణ, మహిళా భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనా పేరుతో విధ్వంస పాలన

బుగ్గారం ప్రభాతవార్త 13 జనవరి :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో తీళిళీ పార్టీ మండల అధ్యక్షుడు గాలి పెల్లి మహేష్ బిఆర్ఎస్ కౌశిక్ రెడ్డి దాడిపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి జిల్లా తీళిళీ పార్టీ కార్యాలయం పై దాడి చేసి పార్టీ కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేసి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చిత్ర పటాలను పగులగొట్టడం నీచమైన చర్యగా అభివర్ణించారు. అలాగే హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లతో పాటు, పార్టీ మారిన జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ ఏ పార్టీకి చెందిన ఎమ్మెల్యే వొ చెప్పాలి న్నందుకు సమావేశం నుంచి పోలీసుల తో బయటకు పంపించి అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ పజా పాలన పేరుతో విధ్వంస పాలన చేస్తున్నాదని, హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతూ ప్రతిపక్షాన్ని అనగ దొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శ్రీరామ్ సాగర్ లో పుష్కలంగా నీరు ఉన్న సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కెసిఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఎత్తిపోస్తే రైతులకు సాగునీరు అందేదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి సంవత్స రం గడిచిన రైతు భరోసా ఇవ్వలేదని, పూర్తి స్థాయి రుణమాఫీ చేయలేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేయాలని, 15000 రూ. రైతు భరోసా ఇవ్వాలని, భూమి లేని నిరుపేదలకు 12000 రూ. ఇవ్వాలని డైమండ్ చేశారు ఈ కార్యక్రమంలో తీళిళీ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అమాత్యులారా.. ఏందీ గోస...



మొదటిపేజీ తరువాయి

అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా నిలుస్తున్న వెంకటాపురం, చర్ల ప్రధాన రహదారి పై నిత్యం నరకాన్ని తలపిస్తున్న రహదారుల అవినీతి కథ ఇది...వెంకటాపురం మండలం బోదాపురం వద్ద ప్రధాన రహదారిపై ఇసుక లారీలు దిగబడడంతో హైదరాబాద్, విజయవాడ, చత్తీస్గడ్ వంటి సుదూర ప్రాంతాల నుంచి వాజేడు, వెంకటాపురం, చర్ల మండలాలకు చేరుకునే ప్రయాణికులు లారీలు దిగబడడంతో ప్రధాన రహదారిపై గంటలకు కొద్ది అసహనంతో నిలిచిపోయారు. అమాత్యులారా, అధికారులారా ఏందీ గోస అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారుల పుణ్యమా అంటా ఈ ప్రాంతంలో రహదారులు రోజు రోజుకి విధ్వంసం అవుతున్నాయి. సుమారు మూడు అడుగుల పైగా ఉన్న గుంటలతో ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. రహదారులు నాణ్యతతో నిర్మించండని, గుంటలు పడుతున్నాయని, మరమ్మత్తులు చేయండని సంబంధిత శాఖ వారికి మొరపెట్టుకున్నా ఫలితం శూన్యమని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఓ రాజకీయ పార్టీకి చెందిన గుత్తేదారుకి కొన్ని సంవత్స రాలుగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు మోకరిల్లారని ప్రజల్లో గుసగుసలు వినపడుతున్నాయి. సదరు నేత కనుసనలలోనే నాసిరకం నిర్మాణ పనులు ములుగు జిల్లా వ్యాప్తంగా కొనసాగాయని పుకార్లు షికారు చేస్తున్నాయి. ప్రభుత్వం మారిన ఆర్ అండ్ బి శాఖలో ఇంకా ఆ నేత చక్రం తిప్పుతున్నాడని సమాచారం ఉంది. ఎకోసెన్సిటివ్ ప్రాంతమైన గోదావరి ఒడ్డున సైతం తారు మిక్స్ ప్లాంట్ నిర్మించి ఏకోసెన్సిటివ్ జోన్ నిబంధనలు తుంగలో తొక్కారనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత శాఖ అధికారుల అండదండలతోనే ఏజెన్సీ ప్రాంతంలో రహదారులు నాణ్యత లేక పెద్ద ఎత్తున విధ్వంసం అవుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ తమ తీరు మార్చుకొని ఏజెన్సీ ప్రాంతంలో రహదారుల నిర్మాణంలో నాణ్యత పాటిస్తే మంచిదని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా పాలన కాదు ప్రజలను వంచించే పాలన

బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు జలంధర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ప్రజా పాలన పేరుతో ప్రజలను వంచిస్తు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వారిపై కేసులు పెడుతు గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి లు మీడియా సమావేశం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి పార్టీ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేయటం హేయమైన చర్య అన్నారు. కరీంనగర్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రివ్యూ మీటింగ్లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని ఏ పార్టీకి చెందిన ఏం ఎల్ ఏ వో చెప్పాలన్నందుకు బలవంతంగా సమావేశం నుంచి పోలీసులతో బయటకు పంపించటాన్ని తీవ్రంగా ఖండించారు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో రాక్షస పాలన చేస్తున్నదని హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతు ప్రజల కోసం పోరాడే ప్రతిపక్షాన్ని గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నారుకు నిరం అందించలేక చేతులెత్తేసిందని ఇప్పటికైనా ప్రభుత్వం కాలేశ్వరం ద్వారా నీటిని ఎత్తిపోసి చెరువులు నింపి చివరి ఆయకట్టుకు నీరందించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఏం సి మాజీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, జిల్లా మాజీ రైతు బంధు సమితి సభ్యులు ఓరుగంటి అశోక్ రావు, మాజీ ఉప సర్పంచ్ ఏడమల మల్లారెడ్డి, ఫాక్స్ ఉపాధ్యక్షుడు నవ్వ తిరుపతి, మాజీ ఎంపిటిసి గొలిలక్ష్మి గంగారెడ్డి, నాయకులు గుడ్ల పెద్దన్న, సిద్దెంకి మల్లారెడ్డి, కలకోట సత్యం, రత్నం, బోజనపు శ్రీనివాస్, కొమల్ల జలంధర్, పంగ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కమనీయంగా గోధారంగనాథుల తిరుకళ్యాణం

గార్ల, జనవరి13 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని శ్రీభూ,నీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీగోదారంగనాథ స్వామి,అమ్మవారలకు అంగరంగ వైభవంగా తిరుకళ్యాణం జరిపించారు. ధనుర్మాస వ్రతమహోత్సవాలు ముగింపును పురస్కరించుకొని ప్రతియేటా ఆలయంలో స్వామివారికి అమ్మవారికి కనుల పండువగా తిరుకళ్యాణం జరిపించడం ఆనవాయితీ. ఆలయ అర్చకులు రామాయణం అమృతాచార్యులు, విష్ణుస్వామి,లు స్వామి, అమ్మవారలకు సన్నాయి మేళతాళాల నడుమ వేదమంత్రోత్స రణలతో అభిషేకాలు జరిపించారు. సన్నాయి మేళతాళాల నడుమ, గోవిందా.. హరిగోవిందా భక్తుల నామస్మరణాల మద్య వివిధ రకాల పూలు, గజపూలమాలతో వైభవంగా అలంకరించిన కళ్యాణమండపంలోకి వేంచేపుచేశారు.



ఈతిరుకళ్యాణ మహోత్సవ ఘట్టంలో పర్నూరి కుటుంబరావు కనకమ్మ, ఉప్పల హరీష్, సాయి అనుప్రియ, పింగళి విజయభాస్కర్ రెడ్డి, సౌజన్య, పింగళి విజయచంద్రారెడ్డి రత్న, పింగళి రవీంద్రారెడ్డి శ్రావ్య, సురవరెడ్డి వెంకటరెడ్డి మంజుల దంపతులు తిరుకళ్యాణ ఘట్టంలో పీటలమీద కూర్చోని స్వామి, అమ్మవారలకు పట్టువస్త్రాలు, పండ్లు, పూలు, పూలమాలలు, పసుపుకుంకుమ,లు సమర్పించగా అర్చకులు మంత్రోత్స రణాలతో అలంకరించారు. సన్నాయి, మేళతాళాలు మ్రోగించగా, అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తూ స్వామివారికి, అమ్మవారలకు విశ్వేసకపూజ, కంకణదారణ, కన్యాదానం చేసి జిలకర బెల్లం సమర్పించి కళ్యాణతంతు కనులార కమనీయంగా నిర్వహించారు. పుల్లఖండం రమేష్‌బాబు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, టిటిడి ధర్మ ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్ మాణిక్యమ్మ దంపతులు, జక్కుల పాండు రంగారావు, పుల్లఖండం కవిత, సాయిశ్రావణి, సాయి మణికంఠ, కంఠం లక్ష్మీ, గాయత్రి, రేవతి, రమా, కళావతి, తదితరులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మండలంలో అత్యంత వైభవంగా గోధారంగనాథుల కళ్యాణం

గార్ల, జనవరి13 (ప్రభాతవార్త): ప్రతియేటా ఆనవాయితీగా భోగిపర్వదినాన మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయం, మండల పరిధి సీతంపేట రామాలయంలో భక్తుల సమక్షంలో సోమవారం ఉదయం వైభవోపేతంగా శ్రీగోదారంగనాధుల కళ్యాణం మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ధి గాంచి దేశంలోనే అరుదుగా కనిపించే శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగాను సిరి సంపదలను కటాక్షించే సుందర మూర్తులు శ్రీగోదా రంగనాథులు మండల కేంద్రంలో కొలువైనారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో





వంశపారంపర్య అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చార్యులు నిత్యం స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేకపూజలు అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ప్రతియేటా భోగి పర్వదినాన శ్రీగోదాలక్ష్మీనారాయణ స్వామికి కళ్యాణం జరిపించడం ఆనవాయితీ. రంగు రంగుల పూలతో ఆలయంలోని కళ్యాణ మండపాన్ని సుందరంగా అలంకరించినారు. మేజర్ పంచాయితీ మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పద్మావతి దంపతులు, బనుకు శ్రీనివాస్ యాదవ్ ప్రమీల, మాటేటి హరిప్రసాద్ పద్మ, బనుకు ఓబుల్‌రాజు అన్నపూర్ణ, భూక్య సైదులునాయక్ దేవిక దంపతులు పూలు,పండ్లు, పసుపుకుంకుమలు, పట్టువస్త్రాలు భక్తిగా సమర్పించి కళ్యాణ ఘట్టంలో పీటలమీద కూర్చున్నారు. అర్చకులు తొలుత అమ్మవారికి, స్వామివారికి అభిషేకం జరిపించి, నూతనపట్టు వస్త్రాలు సమర్పించి గజమాల పూలదండలతో అలంకరించి, వేదమంత్రోత్స రణాలు, సన్నాయి మేళతాళాలు మ్రోగించగా, భక్తుల జయ జయధ్వానాల మధ్య అమ్మవారిని కళ్యాణమండపంలోకి వేంచేపుచేశారు. వేదమంత్రాలు, భక్తుల గోవిందా నామస్మరణతో ఆలయం మారు మ్రోగింది. కాందూరి లక్ష్మీనారాయణ చార్యులు వేదమంత్రాలతో గోదారంగనాథులకు విశ్వేసకపూజ, కంకణధారణ, కన్యాదానంచేసి జిలకరబెల్లం సమర్పించి సన్నాయి మేళతాళాలతో కళ్యాణతంతు ముగించారు. భూక్య సైదులునాయక్ దేవిక దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు, కళ్యాణమండపానికి పూలమాలలు అలంకరణకు సమర్పించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం స్వీకరించారు. ఈకార్యక్రమంలో పబ్బిశెట్టి రంగారావు తరంగిణి, అధికసంఖ్యలో మహిళలు, భక్తులు తదితరులున్నారు.

**సీతంపేట రామాలయంలో కనుల పండువగా గోదారంగనాథుల కళ్యాణం:** ప్రతియేటా ఆయవాయితీగా మండల పరిధి సీతంపేట గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో అర్చకులు తిరునగిరి యాదగిరిస్వామి స్వామివారికి, అమ్మవారలకు అభిషేకాలు జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల పూలతో వైభవంగా అలంకరించిన కళ్యాణ మండపంలోకి వేంచేపుచేశారు. బుడిగ వెంకటేశ్వరరావు అనిత, ఊరుకొండ నరసింహరావు ఉమా దంపతులు పండ్లు, పూలు, పసుపుకుంకుమలతో పట్టువస్త్రాలు, పూలమాలలు సమర్పించగా అర్చకులు స్వామి, అమ్మవారలను వైభవంగా అలంకరించి సన్నాయి మేళతాళాల నడుమ వేదమంత్రోత్స రణాలతో అర్చకులు గోదారంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. భక్తులు కమనీయంగా జరిగిన కళ్యాణాన్ని కనులార వీక్షించి పునీతులైనారు. ధనుర్మాసాన్ని శ్రీవతం అని అంటారని, ఈవ్రతాన్ని గోదాదేవి ఆచరించి రంగనాథుడి అనుగ్రహం పొంది భోగిపర్వదినాన స్వామివారిని కళ్యాణం చేసుకోవడం జరిగినట్లు పురాణాలు చెపుతున్నాయని, ఈవ్రతాన్ని ఎవరైతే ఆచరిస్తారో వారికి శ్రీమహావిష్ణువు అనుగ్రహం లభిస్తుందని, మోక్షం కలుగుతుందని అర్చకులు భక్తులకు వివరించారు. అనంతరం అత్యధికంగా పాల్గొన్న భక్తులు తీర్థప్రసాదాలు, అన్నదానం స్వీకరించారు. ఈకార్యక్రమంలో ప్రముఖులు, పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి క్రీడా సంబురాలు

చిన్నగూడురు,జనవరి 13, ప్రభాతవార్త సంక్రాంతి సంబురాల్లో భాగంగా చిన్నగూడురు గంగా భవాని ట్రాక్టర్ యూనియన్ ఆర్థిక సహాయ సహకారాలతో మండల కేంద్రంలో గ్రామీణ క్రీడలు ప్రారంభం కాగా మొదటిరోజు వాలీబాల్,సంక్రాంతి రోజు ఉదయం ముగ్గుల పోటీలను,మధ్యాహ్నం కబడ్డీ సాయిత్రం షటిల్ బ్యాట్మంటిన్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.కాగ సంక్రాంతి క్రీడ సంబురాలతో గ్రామంలో సందడి వాతవరణం నెలకొంది.

# తొర్రూరు వార్త

## వికలాంగునిపై మమకారం

### స్వంత ఖర్చుతో ట్రైసైకిల్ అందచేత

ఇనుగుర్తి,జనవరి 13, ప్రభాతవార్త



వికలాంగునిపై మమకారంతో చలించిన నాయకుడు స్వంత ఖర్చుతో ట్రైసైకిల్‌ను అందచేసిన సంఘటన మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే..... గ్రామానికి చెందిన ఏర్పుల ఉప్పలయ్యకు అనారోగ్య కారణాలతో ఎడమకాలు పూర్తిగా తొలగించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఉప్పలయ్య ఒంటికాలుతో ఇబ్బందులు పడుతున్న క్రమంలో అతని పరిస్థితి అర్థం చేసుకుని తనకు తోచిన విధంగా ఏదైనా సహాయం చేయాలనే ఆలోచనతో అదే గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు చిర్రగొని కిరణ్ రూ. 8వేలతో కొనుగోలు చేసిన ట్రైసైకిల్‌ను వికలాంగునికి అందచేసి మానవత్వంతో కూడిన దాతృత్వానికి బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా బాధితుడు ఏర్పుల ఉప్పలయ్య మాట్లాడుతూ...తనకు వికలాంగుడని సదరన్ సర్టిఫికేట్ ప్రభుత్వం ఇచ్చినప్పటికి ట్రైసైకిల్ అందివ్వలేదని, సహృదయంతో కిరణ్ అందచేసిన ట్రైసైకిల్‌తో తనకు జీవితంపై మరింత ఆశపెరిగిందన్నారు. కాగ కిరణ్‌ను పలువురు గ్రామప్రజలు అభినందిస్తున్నారు.

## వైభోవంగా గోదా రంగానాయకుల కళ్యాణం

నెల్లికుదురు,జనవరి 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రంగనాయక ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల స్వామి కళ్యాణాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించిన వేదికపై ఆసీనులు చేసి, స్వామివారి కళ్యాణంలో మండల కేంద్రానికి చెందిన కొమురవెల్లి సత్యనారాయణ దంపతులు, గొట్టిముక్కుల వెంకట్‌రెడ్డిదంపతులు పూజలో పాల్గొనగా ఆలయ పూజారులు కోవెల రంగాచారి, వెంకటాచారిలు వైభోవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పులి వెంకన్న, మంచాల వెంకటేశ్వర్లు, రత్నపురం యాకయ్య, వరిపెల్లి మల్లయ్య, వేముల సంపత్, శ్రీనువాస్, ఉపేందర్, అరుణ్ కుమార్, కోల సోమయ్య, గొట్టిముక్కుల యాకయ్య, నారాయణలతోపాటు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోదారంగనాయకుల స్వామి కళ్యాణం

నర్సింహులపేట,జనవరి 13, ప్రభాతవార్త



భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీయోగా నంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల స్వామి కళ్యాణాన్ని శ్రీయోగానంద సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన మంచినీళ్ళ రవీందర్‌రెడ్డిరజిత దంపతులు, తాడబోయిన వెంకన్నస్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించి వేదికపై ఆసీనులను చేసి ఆలయ అర్చకులు శ్రీ కుమారాచార్యులు కళ్యాణోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితీ సభ్యులు ఎరనాగి కిషోర్, బండి రమేష్, మంచినీళ్ళ యాకుబ్‌రెడ్డి, దాసరోజు శేషుకుమార్, పట్నూరి ప్రేమ్‌కుమార్, సమ్మెట ప్రభాకర్, కొండబత్తిని జగదీశ్వర్, బొల్లం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకెఎంఎస్ సదస్సును జయప్రదం చేయాలి

మహబూబాబాద్,జనవరి13,(ప్రభాతవార్త):

జిల్లా లోని పాకాల కొత్తగూడ లో ఈ నెల 17న జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం సదస్సు ను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయం లో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి తిండి పెడుతున్న రైతులు, తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. రైతు ఈ దేశానికి వెన్నుముకని, రైతే ఈ దేశానికి రారాజు, అని పాలక ప్రభుత్వాలు ఎంతో గొప్పలు చెప్పినప్పటికీ,



రైతులను ఆదుకోవడంలో, పాలక ప్రభుత్వాలు, ఎప్పటికప్పుడు రైతులని, మోసం చేస్తూ, వారికి అందాల్సి నటువంటి, ఇవ్వాల్సి నటువంటి, బెనిఫిట్స్ ఇవ్వడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. గత ప్రభుత్వాల విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వాగ్దానం చేసి అధికారం చేపట్టాక రైతులను మరోసారి మోసం చేసిందన్నారు. ముఖ్యంగా రైతులకి రుణమాఫీ రెండు లక్షల రూపాయలని ఏకకాలంలో రుణమాఫీ చేసి, కొత్త రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో15 లక్షల పోడు భూములను సాధించి పెట్టామని అట్టి భూములకు, పట్టా హక్కుల కోసం,పాలక ప్రభుత్వాల పై అలుపెరగని పోరాటాలను రైతు కూలీ సంఘం నిర్వహించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## ఘనంగా భోగి వేడుకలు

మహబూబాబాద్,జనవరి13,(ప్రభాత వార్త :



మహబూబాబాద్ జిల్లాలో ప్రజలు భోగి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం భోగి మంటలు వేశారు. తలంటూ స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి పూజా కార్యక్రమాలు నిర్వహించి పిండివంటలను ఆరగించారు. చిన్నారులకు తల్లిదండ్రులు భోగి పండ్లు పోసి దీవించారు. మహిళలు ఈ ఏడాది చేతికొచ్చిన నూతన ధాన్యపు బియ్యం తో పులగం చేశారు. హరిదాసులు ఇంటింటా తిరిగి ధాన్యం సేకరించారు. బసవన్నలు గంగిరెద్దు లతో ఆటలాడిస్తూ ఊరురా తిరగడం తో చిన్నారులు కేరింతలు కొడుతూ తిలకించారు. పిల్లలు పతంగులు ఎగురవేయడం లో మునిగిపోయారు. ఆడబిడ్డలు, కొత్త అల్లుళ్ళు ఇంటికి రావడంతో జిల్లాకేంద్రం తో పాటు పల్లెల్లో పండగ వాతావరణం సంతరించుకుంది.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరికలు

బయ్యారం,(ప్రభాత వార్త,జనవరి 13.



గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను నడిపిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు గోపన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు సోమవారం జాయిన్ అయ్యారు.మితవాద రివిజనిస్టు రాజకీయాలను వ్యతిరేకిస్తూ రూపొందించిన ప్రతిఘటన పోరాటాలను పురోగమింప చేద్దామని,దున్నేవాడికే భూమి కావాలని ఈ దేశంలో భూమి భుక్తి విముక్తి కోసం పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న నాయకత్వంలో సాగుతున్న ఉద్యమంలో చేరడం జరిగిందని అన్నారు.దేశంలో అనేక అసమానతలు, దోపిడీ దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఈ చేరిక సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. దేశంలో అనేక ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్నాయని ఈ ప్రజా ఉద్యమాలలో విప్లవకారులు అనేక త్యాగాలు చేశారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలోని గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో పది లక్షల ఎకరాలకు పైగా పార్టీ నాయకత్వంలో పోడు భూములు కొట్టించి ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర పార్టీకి ఉందని అన్నారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో నిర్మించిన ప్రజా ఉద్యమంలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తమ వంతు పాత్రను పోషిస్తున్నారని రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్. జిల్లా నాయకులు డి ఉపేందర్. ఆలకుంట్ల సాయిలు. బిక్షపతి. దొడ్డ రాజు. భూక్య లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఘనంగా భోగ భాగ్యాల భోగి సంబురాలు

గార్ల, జనవరి13 (ప్రభాతవార్త):

కష్టాలను భోగిమంటలలో ఆహుతై కొత్త ఆశల కిరణాలు ప్రతి ఒక్కరి జీవితాలలో ప్రసరింపజేసే భోగ భాగ్యాలను ఇచ్చే భోగి సంబురాలు సోమవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణాల నుండి సొంత గ్రామాలకు చేరుకొగా ఇండ్లల్లో కొత్తఅల్లుళ్ళు, కూతుల్లతో ఉమ్మడి కుటుంబంలా కళకళలాడాయి. తెల్లవారు జామునే మహిళలు నిద్రలేచి ఇంటి వాకిట్లో రంగురంగులతో రంగవల్లులు వేసి ముంగిట వేసిన ముగ్గుల్లో గొబ్బెమ్మలు, వరి, సజ్జ, జొన్న, నవధాన్యాలు, రేగిపండ్లు, చిక్కుళ్ళుతో అలంకరించారు. విష్ణుమూర్తికి ప్రీతిపాత్రమైన రేగిపండ్లు, ముద్దబంతి పూలతో వేనీళ్ళతో తలంటు స్నానాలు ఆచరించి, కొత్తబట్టలు ధరించి ఇంట్లో, తులసీపూదోటలో ప్రదక్షణలు చేస్తు భక్తిగా పూజాకార్యక్రమాలు ముగించుకొన్నారు. ఇంటి ముంగిట్లో డూడూ బసవన్నలు విన్యాసాలు, గంగిరెద్దులతో అమ్మ, అయ్యావారలకు దండాలు పెట్టమంటు ప్రదర్శనలతో వాడవాడలు సందడిచేశాయి. స్థానిక లక్ష్మీనారాయణ స్వామి, శ్రీవెంకటేశ్వరస్వామి, సీతంపేట రామాలయం, ఆలయాలలో స్వామివారలను దర్శించుకొని పూజలు నిర్వహించి, వైభవంగా నిర్వహించిన గోదారంగనాథుల, వెంకటేశ్వరస్వామి గోదాదేవిల కళ్యాణంలో పాల్గొని తిలకించారు. ఇంట్లో చేసిన పిండవంటకాలతో భోగిపర్వదినాన్ని సంబరంగా జరుపుకున్నారు.



## బయ్యారం మండలం బిజెపి అధ్యక్షులుగా నాయిని శ్రీనివాస్,

### కొత్తగూడెం జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడుగా మోకాళ్ళ విశ్వేశ్వరరావు నియామకం

బయ్యారం,(ప్రభాత వార్త, జనవరి 13.



బిజెపి పార్టీ బయ్యారం మండల అధ్యక్షుడిగా నాయిని శ్రీనివాస్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల ఇన్చార్జ్, రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మి నారాయణ,కోర్ కమిటీ నాయకులు సోమవారం నియామక ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకానికి మరింత రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నా నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర నాయకులకు, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షుడు, పలువురి ఇతర నాయకులకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ గా బయ్యారం మండలం మొట్ల తిమ్మాపురం గ్రామానికి చెందిన మోకాళ్ళ విశ్వేశ్వరరావుకు నియామక ఉత్తర్వులు అందించినట్లు వారు తెలిపారు.

## పాయం నరసింహారావుకు ఆదర్శ కళా సంస్థ సేవా వారి నంది అవార్డు ప్రధానం

బయ్యారం,(ప్రభాత వార్త,జనవరి 13.



మండలంలోని అల్లిగూడెం పంచాయతీ పరిధిలో పాయం నరసింహారావు గత కొంతకాలంగా పలు పాటలు, గేయాలు రాస్తూ పలువురి గాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా ఆదర్శ కళాసేవ సంస్థ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జిన్నారం గ్రామంలో 25వ సిల్వర్ జూబ్లీ పాటల పోటీలను నిర్వహించినట్లు బయ్యారం మండల గ్రామీణ యువకుడు పాయం నర్సింహారావు తెలిపారు, ఈ సందర్భంగా పోటీలలో ఆదర్శ కళాసేవ సంస్థ అధ్యక్షుడు లింగంపల్లి రాజలింగం,సినీ నటుడు గేయ రచయిత తెలం మురళి మధు, నేరణాల కిషోర్, రేల రవి, రమాదేవి,సిల్వర్ జూబ్లీ నంది అవార్డుకు. పాటమ్మ ,నువ్వే నా ప్రాణం, అందాల సుందరి వే,రంగు రంగుల సంక్రాంతి, మూడు పాటలు ఎంపిక కావడంతో, ఆదర్శ రత్న నంది అవార్డును నర్సింహారావు కు ప్రధానం చేసినట్లు సోమవారం తెలిపారు.సుమారుగా ఇప్పటి వరకు 250 పాటలు రాసి ,పాడినట్లు వారు తెలిపారు.దీనితో వారి గ్రామంలో పలువురు, అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడాపోటీలలో తమ క్రీడానైపుణాలను వెలికి తీయాలి

గార్ల, జనవరి13 (ప్రభాతవార్త):

గ్రామీణస్థాయిలో నిర్వహించే క్రీడాపోటీలలో పాల్గొని క్రీడాకారులు తమ క్రీడానైపుణ్యాలను వెలికితీసి మెరుగుపర్చుకోవాలని బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గుమ్మడి మహేష్ జ్ఞాపకార్థంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మండలస్థాయి వాలీబాల్ పోటీలను సోమవారం ఆమే ముఖ్యఅతిథిగా పాల్గొని మండల కాంగ్రెస్ నాయకులు గుగులోత్ వీర్యానాయక్, మాళోత్ హనుమంతు,లతో కలిసి



వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు క్రీడలతో శరీరదారుఢ్యం, మానసిక ఉల్లాసం పొందవచ్చే కాక క్రీడాకారుల మధ్య స్నేహపూర్వక వాతావరణ సంబందాలు ఏర్పడుతాయని సూచించారు. క్రీడలలో గెలుపొందిన వారికి దాత గుండెబోయిన నాగమణి ప్రథమ బహుమతిగా 5016రూ..లు, మండల కాంగ్రెస్ నాయకులు గుగులోత్ వీర్యా అందించే ద్వితీయ బహుమతి 3016రూ..లు, తృతీయ బహుమతి 2016రూ..లు నగదు బహుమతులుగా అందజేయడం జరుగుతుందని యూత్ కమిటి ఈసందర్భంగా పేర్కొన్నారు. అంబేద్కర్ యూత్ నాయకులు పూనెం రాంబాబు, పెండకట్ల అచ్యుత్, పెండకట్ల అభి, బొర్రనవీన్, గ్రామపెద్దలు ఈసం వెంకన్న, కబ్బాకుల అరవిందు, కొమ్ము వీరభద్రం, క్రీడాకారులు, తదితరులున్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు దర్పణం మకర సంక్రాంతి: నేడు మకర సంక్రాంతి

*పరకాల జనవరి 13 (ప్రభాత వార్త )*

సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణం మకర సంక్రమణం నుండి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేష, వృషభ, మిథున రాశుల్లో కొనసాగినంత కాలము ఉత్తరాయణం. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయణం. కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గరి నుండి మొదలై, ఆ తరువాత సింహ, కన్య, తుల, వృశ్చిక, ధనూరాశుల్లో కొనసాగినంత కాలం దక్షిణాయణము, మానసికమైన అర్చనకు, ధ్యానానికీ, యోగానికీ, దీక్షలకు, బ్రహ్మచర్యానికి, నియమనిష్టలకు అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయణం. పన్నెండు నెలల సంవత్సరకాలంలో ఆరు నెలల దక్షిణాయణం దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణం దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలం ఉత్తరాయణ పుణ్యకాలం. కనుకనే ఉత్తరాయణం వరకూ ఎదురు చూసి ఉత్తరాయణం ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు మహానుభావుడైన భీష్ముడు. సంక్రాంతి లేదా సంక్రమణం అంటే చేరుట అని అర్థం. జయ సింహ కల్పద్రుమం అనే గ్రంథంలో సంక్రాంతిని ఇలా నిర్వహించారు తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమణేషు సంచరతః సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉతరః రాశౌ సంక్రమణ ప్రవేశ సంక్రాంతి మేషం మొదలైన 12 రాశుల్లో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి సూర్యుని చలనంలో (రథయాత్రలో) ఘట్టాలు నాలుగు. అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమాణాన్ని సంక్రాంతి పండుగగా వ్యవహరిస్తారు. మార్గశిరం పూర్తికాగానే ఉత్తరాయణం మొదలవుతుంది. సంక్రాంతి పండుగ శోభ పట్టణాల్లో కంటే పల్లెల్లోనే కనువిందు చేస్తుంది. సంక్రాంతి పండుగ రోజు పల్లెల్లో నివశించే మహిళలు తమ తమ ఇళ్ల ఆరుబయట కొత్త కుండలో కొత్త బియ్యం, కొత్త బెల్లం, పాలు కలిపి పాయసం తయారు చేసి సూర్య భగవానుడకి నైవేద్యం సమర్పిస్తారు. ఆ పాయసం ప్రసాదంగా భావించి ఆరగిస్తారు. సంక్రాంతి పండుగ రోజు పల్లెలు కళకళలాడుతూ కనిపిస్తాయి. ఆకాశంలో గాలిపటాలు ఎగురుతూనే ఉంటాయి. నేలపై కోడిపందాలు, ఎడ్ల పందాలు వేడుకగా జరుగుతుంటాయి. దానాదులు ఉత్తరాయణ పుణ్యకాలమైన సంక్రాంతి రోజున చేయు ఏ దానమైన శ్రేష్టమైనదని చెప్పబడింది. ధాన్యం, ఫలాలు, వినసకర్ర, వస్త్రం, కాయగూరలు, దుంపలు, నువ్వులు, చెరకు మొదలైనవి దానం చేస్తారు. ఇవి కాక ఈ కాలమందు చేయు గోదానం వలన స్వర్గవాసం కలుగునని విశ్వసిస్తారు.

# అంబరాన్నంటిన భోగి సంబురాలు

## భోగి మంటలతో ప్రారంభమైన సంక్రాంతి గాలిపటాలతో ఎంజాయ్ చేసిన యువతీ యువకులు

*పరకాల ప్రభాతవార్త*

పరకాల డివిజన్ లో భోగి సంబురాలు ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి వేడుకల్లో తొలిరోజు సోమవారం భోగి వేడుకలను ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. డివిజన్ పరిధిలోని ఆత్మకూర్, శాయంపేట, దామెర, నడి కూడా, పరకాల మండలాల్లో సంక్రాంతి వేడుకను ఘనంగా చేసుకున్నారు. భోగిని పురస్కరించుకుని ప్రజలు ముగ్గులు వేసి తెల్లవారుజామునే భోగి మంటలను వెలిగించారు. పట్టణం, గ్రామాల్లో పాత సామాన్లు ఆ భోగి మంటల్లో వేస్తూ సరికొత్త సంక్రాంతికి స్వాగతం పలికారు. మంటల చుట్టూ నృత్యాలు చేస్తూ సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ పండుగను జరుపుకున్నారు. మరోవైపు రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియాలో అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఈ సంక్రాంతి అందరి ఇళ్లలో సంతోషాన్ని నింపాలని వారు కోరుతున్నారు. తెలుగు వారి పండుగలో మొదటిదైన భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే అంతా భోగి వేడుకల్లో పాల్గొన్నారు. గంగిరెద్దులు, హరిదాసులు, మేలాల నడుమ రంగవల్లులపై గొబ్బెమ్మలు ఉంచి భోగి మంటలు వేశారు. వాటి చుట్టూ ప్రదక్షిణలు చేసి మహిళలు, పిల్లలు సందడి చేశారు. ఆప్యాయాలను పంచుతూ ఆత్మీయత, అనురాగాలను పెంచిన పండుగకు నూతన సంవత్సర శోభను సంతరించుకుంది. ఇంటికి వచ్చే అల్లుళ్ళ, కోడళ్ల, ఆడపడుచులతో ఇళ్ళన్ని కళకళలాడాయి. గంగిరెద్దుల ఆటలు, పలు రకాల రంగులతో ఇళ్ల ముందు ముగ్గులు, గొబ్బెమ్మలతో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నపిల్లలు, యువతి యువకులు కేరింతల మధ్య పతంగులను ఎగురవేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులు, యువకులు, పెద్దలు మేడలపై సౌండ్ సిస్టం లను పెట్టి పాటల మధ్య గాలి పటాలను ఎగిరేసి ఎంజాయ్ చేశారు.



# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం దాస్యం వినయ్ భాస్కర్.

*హసన్ పర్తి, జనవరి 13, ప్రభాతవార్త.*

కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వడ్డేపల్లి లోని తన ఇంటి వద్ద సోమవారం పార్టీ బీమా చెక్కును కార్యకర్త కుటుంబానికి అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ములకలపల్లి కుమారస్వామి ఇటీవల మరణించారు. కాగా పార్టీ సభ్యత్వ బీమా చెక్కు రెండు లక్షల రూపాయ లను దాస్యం వినయ్ భాస్కర్ వడ్డేపల్లి ఇంటి వద్ద సోమవారం రోజున చెక్కును బాధిత కుటుంబసభ్యులు కుమారస్వామి భార్య సవితకు అందజేశారు. పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. పార్టీకి బలం కార్యకర్తలే అని, పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకొని ఉన్న వారికి మంచి రోజులు వస్తాయని అన్నారు. పార్టీ కార్యకర్తల కష్టసుఖాలు తెలిసే ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ టిఆర్ఎస్ అధ్యక్షుడు బండి రజని కుమార్, బైరాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు సాంబ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మధుకర్ రెడ్డి , పీఏసీఎస్ మల్లారెడ్డి పల్లె సొసైటీ వైస్ చైర్మన్ ములకలపల్లి జయశంకర్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గోగుల శ్రీనివాస్, టీఆర్ఎస్వీ నాయకులు జట్టి రాజేందర్, నాయకులు పిడుగు రాజేందర్, యాదగిరి, శివకుమార్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# కోటగుల్ల త్రికోట శివాలయాన్ని దర్శించిన పగడాల

*పరకాల జనవరి 13 (ప్రభాత వార్త )*

పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలోని కోట గుల్ల త్రికూట శివాలయం 900 సంవత్సరాల క్రితం కాకతీయులు నిర్మించినటువంటి శివాలయాన్ని ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సోమవారం రోజున పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ మాట్లాడుతూ అతి ప్రాచీనమైన ఈ దేవాలయాన్ని పునర్ నిర్మించుకోవాలని దానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పురావస్తు శాఖ అధికారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ యొక్క గుడి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, మాజీ మండల అధ్యక్షుడు బలవంతుల రాజు, ఇర్సడ్ల సదానందం, ఆత్మకూరు మాజీ ఎంపిటిసి బయ్య రమరాజు, బొల్లపల్లి రాజు, అధ్యక్షుడు వాడికారి రాజు, ఎస్.డి సర్దార్, అల్లె మహేందర్, హిమామ్ పాషా, నిమ్మల నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు






# శాయంపేటలో భోగి,సంక్రాంతి రంగవల్లుల పోటీలు.

*శాయంపేట,జనవరి 13, ప్రభాతవార్త:*

శాయంపేట మండల కేంద్రంలోని కుమ్మరి వీధిలో భోగి, సంక్రాంతి సంబరాల్లో భాగంగా బేరుగు తరుణ్ గోపి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళలు, తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ



అద్భుతమైన రంగవల్లులను భోగి, సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి భింబించేలా రూపొందించారు. ఈ పోటీల్లో మహిళలు తమ పిల్లలతో కలిసి పనిచేస్తూ జట్టుగా పోటీ పడ్డారు. ఈ సందర్భంగా బేరుగు తరుణ్ గోపి మాట్లాడుతూ పండుగ పర్వదినాన ముగ్గుల పోటీల్లో వారి సహకార స్ఫూర్తిని, కళాత్మక నైపుణ్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు . అత్యుత్తమ రంగవల్లులకు ప్రథమ, ధ్వితీయ, తృతీయ, ప్రత్యేక బహుమతులను ప్రకటించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిగా 2016, గుండు నవ్య, ద్వితీయ బహుమతి గా 1016, దిండిగాల సుప్రియ, ప్రియ, తృతీయ బహుమతిగా సామల మిన్నుకు పట్టు చీరను బహుమతులుగా గెలుపొందారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ సర్పంచ్ వలపదాసు చంద్ర మోళి, కో స్పాన్సర్ బాసాని సాయి, ఏనుగుల శ్రావణ్, గిద్దమారి సురేష్ ఉప్పునూతల మణికేష్, ఉప్పు రమేష్, గొలుసు చరణ్, బంటి, సమీర్ డీజే, బాసాని వినయ్, రాజ్ కుమార్ గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు, ఆర్టీసీ ప్రయాణికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*జనవరి 13, ప్రభాతవార్త బాలసముద్రం :*

వరంగల్ రీజియన్ లోని 9 డిపోల ఆర్టీసీ కార్మికులకు , డిపో మేనేజర్లకు, సూపర్వైజర్లకు, మెకానిక్ సిబ్బందికి, సెక్యూరిటీ సిబ్బందికి అందరికి పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. డ్రైవర్, కండక్టర్ సోదరులు శక్తి వంచన లేకుండా సంక్రాంతి ప్రయాణికులను వాళ్ళ గమ్యస్థానంలో క్షేమంగా చేరవేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. తిరుగు ప్రయాణంలో కూడా ప్రజలందరూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి క్షేమంగా గమ్యస్థానం చేరాలని ఆర్టీసీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్మిక



కుటుంబ సభ్యులు అందరూ సంక్రాంతి పర్వదినాన సుఖ సంతోషాలతో గడపాలని, భగవంతుని ఆశీస్సులు ఆర్టీసీ కార్మికులందరిపై ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. తిరుగు ప్రయాణంలో కూడా ఆర్టీసీ ప్రయాణికులను తిరిగి వారి గమ్యస్థానంలో క్షేమంగా చేర్చి ఆర్టీసీ వరంగల్ రీజియన్ కు మంచి పేరు తీసుకురావాలని ఆర్టీసీ కార్మికులను కోరారు.

# ఖబర్ధార్ పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు

### ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్



**ములుగు, జనవరి 13, ప్రభాతవార్త :** కరీంనగర్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ గారిపై అసభ్య పదజాలంతో దూషిస్తూ, గూండాగిరి చేస్తున్న కౌశిక్ రెడ్డి గారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అనుబంధ బీసీ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశం లో మాట్లాడుతూ వాడి కౌశిక్ రెడ్డిని బి.ఆర్.ఎస్. పార్టీ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి నీ తల పొగరు తగ్గించుకొని మాట్లాడాలన్నారు. నీకు రాజకీయ ఓనమాలు నేర్పిందే కాంగ్రెస్ పార్టీ అని నీ కుటుంబ నేపథ్యం కూడా కాంగ్రెస్ పార్టీనే.కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే బి.ఆర్.ఎస్.పార్టీకి తొత్తుల మారిన గుంటనక్కవు నీవని ఆయన అన్నారు. భార్యను, కూతురును అడ్డుపెట్టుకొని మొన్న ఎన్నికల్లో గెలిచిన నీవు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడుతున్నావా అని ఆయన తెలిపారు. గుండాయిజం చేస్తే రాజకీయ నాయకుడివి కాలేవని వెంటనే గూండా యాక్ట్ కింద రౌడి షీట్ ఓపెన్ చేయాలని డిమాండ్. కరీంనగర్ జగిత్యాల ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ గారిపై అసభ్య పదజాలంతో దూషిస్తూ, గూండాయిజన్ని చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పదవిని తొలగించి, గూండా యాక్ట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భముగా రవి యాదవ్ గారు మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డి ఖబర్ధార్, నీ రాజకీయ నేపథ్యం ఒకసారి గుర్తు తెచ్చుకో, నీకు రాజకీయ ఓనమాలు నేర్పిందే కాంగ్రెస్ పార్టీ, నీకు రెండు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ, నీకు రాజకీయ ఓనమాలు నేర్పిన కాంగ్రెస్ పార్టీని దూషించడం నిజంగా సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షతో రాజకీయంగా ఎదిగి, అన్నం పెట్టిన పార్టీకే సున్నం పెట్టి బి.ఆర్.ఎస్. పార్టీకి తొత్తుల మారి, కాంగ్రెస్ పార్టీ రహస్యాలను ప్రతిపక్ష పార్టీకి మోసుకెళ్ళిన నీచమైన వ్యక్తిత్వం నీదని, మొన్న ఎన్నికల్లో భార్యను, కూతురును అడ్డు పెట్టుకుని గెలిచిన నీవు కూడా నేడు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడేవాడివి అయ్యావ అని అన్నారు. హుజూరాబాద్ ప్రజలకు చెప్తున్న గెలవకపోతే నా శవయాత్ర, గెలిస్తే విజయ యాత్ర చేస్తానని బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన నీవు కూడా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ గారిపై అసభ్య పదజాలంతో మాట్లాడడం నీచాతినీచం అని అన్నారు. ఇప్పటికీ అయిన నీ పద్ధతి మార్చుకో అని, రౌడీయిజం చేస్తే రాజకీయ నాయకుడివి కాలేవు అని గుర్తుంచుకో అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి గల్లిగల్లికి అభిమానులు ఉన్నారని గుర్తుంచుకో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియజ్ మీర్జా, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గందె శ్రీను, మండల బీసీ సెల్ అధ్యక్షులు పొదాల ఓం ప్రకాష్, జిల్లా బీసీ సెల్ కోశాధికారి ఒడ రాజు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జగ్గాని రఘువీర్, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి ఇమ్మడి రమేష్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిని రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సర్వర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది

### సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు.. మృతురాలి కుటుంబానికి చేయూత



**ములుగు, జనవరి 13, ప్రభాతవార్త :** నిరుపేద బాధిత కుటుంబాలకు సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఎల్లవేళల అండగా ఉంటుందని సర్వర్ చారి టబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు అన్నారు, ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల దేవక్క ఇటీవలే అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు సోమ వారం వెళ్ళి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు, సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందించారు, బాధితులకు ఆపద సమయంలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆసరాగా ఉంటుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు మామిడిపెల్లి రమేష్, లావుడ్య సుక్రాం, చంటి అనిల్, అజీజ్ పాషా,మహేష్, శ్రీమాన్, నగేష్,రాజేష్, శ్రీకాంత్,తదితరులు ఉన్నారు.

## క్రీడోత్సవాలు



**చండూరు/గట్టుప్పల్,జనవరి13,ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ తెరట్‌పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో క్రీడోత్స వాలలో భాగంగా వాలీబాల్ పోటీలను సోమవారం నిర్వహించారు.ఈ పోటీలను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్ గువేరా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నిరంతరం విద్యార్థి,యువజన సమస్యలపై పోరాడుతుందని ,అంతేకాకుండా యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడోత్స వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం క్రీడలకోసం క్రీడాస్థలాలను ఏర్పాటు చేయాలన్నారు.గత ప్రభుత్వం క్రీడాస్థలాల పేరుతో బోర్డులను నాటిందితప్ప ఎక్కడా క్రీడా స్థలం అభివృద్ధి చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం క్రీడా స్థలాలు ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్స హించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, తేరాట్‌పల్లి మాజి ఎంపిటిసి గొరిగె సత్తయ్య,సింగిల్ విండో డైరెక్టర్ అచ్చిన శ్రీను,ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,ప్రజా సంఘాల నాయకులు కట్ట శ్రీను,పబ్బు మారయ్య,వల్లూరు శ్రీశైలం,పగిళ్ల శ్రీశైలం,గిరి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి దాతలు విరాళం అందజేత

**చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం నేరడ గ్రామంలోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాసం సందర్భంగా శ్రీగోదాదేవి రంగానాథ స్వామి తిరు కల్యాణ మహోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్స వమూర్తులను అందంగా అలంకరించి వేద మంత్రారణలతో కల్యాణోత్స వంను ఆలయ అర్చకులు పాండురంగా చార్యులు, కారంపూడి ప్రశాంతాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకుల వసతి గృహం నిర్మాణానికి గాను దుబ్బాక నర్సింహ్మారెడ్డి, విద్యుల్లత దంపతులు రూ.50వేలు, ముషం వేణుమాధవ్ నిర్మల, పుట్టపర్తిని భిక్షపతి ప్రమీల, ఇమ్మడి కృష్ణమూర్తి లక్ష్మమ్మ, కర్నాటి సోమశేఖర్ జయలక్ష్మీ దంపతులు రూ.25వేల చొప్పున అందజేశారు.

## ఘనంగా భోగి వేడుకలు

**మునగాల జనవరి 13 ప్రభాతవార్త**



మునగాల మండలంలో భోగి వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద భోగిమంటలు వేసి భోగి పండుగ వేడుకలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. భోగి పండుగ సందర్భంగా చిన్న పిల్లలకు భోగి పండ్లు పోయడం జరిగింది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. మహిళలు వారు వారి ఇండ్ల ముందు భోగి కుండలతో కూడిన ముగ్గులతో రంగులు దిద్దడం జరిగింది. రంగులు దిద్దిన తీరు పలువురు అకట్టుకున్నాయి.

# ములుగు వార్త

## సంగ శివన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు

### కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎన్ హెచ్ ఆర్ సి నాయకులు రూ. 10 వేలు ఆర్థిక సాయం, 50 కిలోల బియ్యం అందజేత

**ములుగు, జనవరి 13, ప్రభాతవార్త :** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా మల్లంపల్లి మండల నాయకులు సంగ శివయ్య యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈరోజు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి అతని చిత్రపటానికి నివాళులు అర్పించారు. శివన్న కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, మల్లంపల్లి మండల అధ్యక్షులు గట్ల రవి, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము, జిల్లా నాయకులు గొంగళ్ల కట్టయ్య, కొడారి గణేష్, సల్పాల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## రేపాల వాకిట్లో సంక్రాంతి రంగవల్లులు

### ఆకర్షనీయమైన ముగ్గులతో భోగి పండుగ వేడుకలు



**ములుగు, జనవరి 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో ప్రముఖ వ్యాపారి రేపాల సత్యనారాయణ కుమార్తెలు రేపాల అక్షయ, రేపాల వర్షిని లు తమ ఇంటి వాకిట్లో ఆకర్షణీయమైన ముగ్గులు వేసి పలువురి అభినందనలు ఆశీర్వాదాలు పొందారు. చిన్న వయసులోనే ఆకర్షనీయమైన రంగవల్లులను వేస్తున్న పిల్లలను పలువురు గ్రామస్తులు అభినందించారు.

## ఆటలు స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయి

**చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :**

ఆటలు క్రీడాకారుల్లో స్నేహ సంబంధాలు పెంపొందించడంతో పాటు, చక్కని శరీరాకృతి నిర్మాణానికి దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అంతటి నర్సింహ గౌడ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని వెలిమినేడు గ్రామంలో మిత్రసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దేశబోయిన నర్సింహ, నాతి కిరణ్, బీఆర్ఎస్ నాయకులు నాతి శ్రీనివాస్ నిర్వాహకులు దేశబోయిన లింగస్వామి, రూపని అజిత్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

పాఠశాలలకు సెలవులు ఉండడంతో పిల్లలపై ఒకన్నేసి ఉంచండి.

ప్రమాదలను నివారించండి.

పసర ఎస్,ఐ.అచ్చు కమలాకర్..

**గోవిందరావుపేట ప్రభాతవార్త** సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలలకు సెలవులు ఉండడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని,ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని సోమ వారం నాడు పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ సూచించారు. సందర్భంగా ఎస్ ఐ కమలాకర్ మాట్లాడుతూ,పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని,ఈత నేర్పించాల్సిన అవసరమైతే పెద్దవారు స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహానాలు ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనం నడపవద్దని,పిల్లలకు వాహానాల తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్లు ట్యాబ్‌లు పిల్లలకి



అలవాటు చేయొద్దని,వారికి ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా చూడాలని, ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడం వల్ల అనర్థాలకు దారి తీస్తుందిని. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపవద్దని, ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలి.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలని అన్నారు. కాలిగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తి గల ఆంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన శిక్షణ ఇప్పించాలిని, తల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలిని,పసర ఎస్, ఐ. అచ్చు. కమలాకర్ కోరారు.

# పసర జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ సమస్య పరిష్కరించాలి

. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

మండలంలోని పసర గ్రామంలో గత నెల రోజులుగా లైట్లు లేకపోవడంతో గ్రామ ప్రజలు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు ఈ సమస్యను పట్టించుకోకపోవడం, లైట్లు వెలిగించాలనే సోయీ లేకపోవడం వారి అశ్రద్ధకు నిదర్శనమని అన్నారు. చిన్న చిన్న గ్రామపంచాయతీలు ఒక్కరోజు లైట్లు లేకుంటేనే వెంటనే ప్రజల అవసర నిమిత్తం వీధిలైట్లు వెలిగించేలా చూస్తారు. కానీ పసర లాంటి మేజర్ గ్రామపంచాయతీ అందులోను జాతీయ రహదారి ఆనుకుని ఉన్నటువంటి గ్రామం అయినా కూడా నెల రోజులుగా వీధిలైట్ల సమస్య ఉన్న దీనిని పట్టించు కోకపోవడం ప్రభుత్వం మరియు పాలకుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం అని అన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించి గ్రామంలో వీధిలైట్లు వెలిగించాలని అంధకారం నుండి గ్రామాన్ని వెలుతురులోకి తీసుకురావాలని సంక్రాంతి పర్వదినాన ప్రజలకు వెలుగులు అందించాలని



ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమల్లారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పొదిల్లా చిట్టిబాబు, తీగల ఆగి రెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి, మండల నాయకులు అంబాల మురళి, ఖ్యాతం సూర్యనారాయణ, ముమ్మడి ఉపేంద్ర చారి, జిట్టబోయిన రమేష్, బుర్ర శ్రీను, పాల్గొన్నారు.

# తుడుందెబ్బ మహాసభను విజయవంతం చేయండి!

అదివాసీలు ఈసభకు అధికసంఖ్యలో రావాలి,

అన్ని జిల్లాల నుంచి తరలి రావాలి.



**తాడ్వాయిప్రభాతవార్త(13జనవరి)** తుడుం దెబ్బ మహసభను విజయ వంతంచేయాలనిజిల్లా కోకన్వీనర్ పాయం కోటేశ్వర్ రావు అన్నారు. తాడ్వాయి మండల ప్రసిడెంట్ మోకాళ్ల వెంకటేశ్ అద్యక్షతన సోమవార్ మండలకేంద్రంలో సమావేం జరిగింది. గిరిజనమహసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆనంతరం కోటేశ్ మాట్లాడుతు అదివాసిలు ఈసభకు అధికసంఖ్యలో తరలిరావాలని,పిలుపునిచ్చారు. చాలాకాలంగా పరిష్కారం కానిసమస్యలు పెండింగ్ లోనె ఉంటున్నాయన్నారు. ఈసభలోచర్చించే అవకాశం ఉందని, అన్నికేటగిరులనుంచి రావాలనిసూచించారు. మండలాల వారిగ నెలకొన్న సమస్యలను ఏడాదికొక సారికూడ చర్చించుకోవడం లేదన్నారు. ఇలాగైతె మనసమస్యలు గాడితప్పిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఐటిడిఏ అదికారులు ఏదైనసమస్య కోసంవెల్లి దరఖాస్తు చేస్తెవెంటనె పరిష్కరించేది. ఇప్పుడు మనసమస్యలను అధికారులు పట్టించుకోవడం లేధన్నారు.ఐటిడిఏ పాలనగాడితప్పిందని తెలిపారు. అందుకోసమే ఇటువంటి మహసభల్లో చర్చించితె అందరుకూడ ఒకేతాటిమీదకు వస్తె బాగుంటుందని తెలిపారు.

# నిర్లక్షపు నీడలో... మిని జాతర

గద్దెలపై కిక్కిరిసిన భక్తులు,

జాతర పరసరాల్లో ఎక్కడ చూసిన భక్త జనమే,

సౌకర్యాల మాటెత్తని అధికారులు ,

మినిజాతర సమీపిస్తుండగా ముందస్తుగ మొక్కులు.

**తాడ్వాయిప్రభాతవార్త (13జనవరి)** మినిజాతర సమీ పిస్తుండ టంతో మేడారంలో భక్తులరద్దీ పెరిగింది. ఇసుకపోస్తె రాలనివిధంగా భక్తులు ఉన్నారు. ప్రతీరోజు భక్తులు వేల సంఖ్యలో వస్తున్నారు. పొరుగు రాష్టాలే కాకుండా దేశ,వీదేశాల నుంచికూడ వస్తున్నారు. జంపన్నవాగు, నార్లాపురం చింతలక్రాస్, ఐటిడీఏ క్యాంపు ఆపీసు చింతల క్రాస్ ఏరియాలలో విడిది చేస్తున్నారు .పిబ్రవరి 12,,,13,, ,14 ,,15 తేదిలలో మినిజాతర నిర్వహిస్తా_మని పూజారులు ప్రకటించారు. నెలరోజులు మాత్రమె మిగిలింది. భక్తులరద్దీ పెరిగి నప్పటికి అధికారులు మాత్రం ఏర్పాట్లవైపున చూడకపోవడం మీనమీసాలను లెక్కపెట్టినట్లుగా నిర్లక్షపు నీడలో ఉన్నారనే విమర్సలు వస్తున్నాయి విద్యాసంస్థలకు సంక్రాంతిపండుగ సెలవులు వచ్చాయి. దీంతో ఉద్యోగులు, వ్యాపారస్తులు, వేలాదిగా వస్తున్నారు. నిలువెత్తు బంగారాన్ని తీసుకుని దేవతలకు మొక్కులు సమర్పించుతున్నారు.

అవస్థలుపడుతున్నభక్తులు! దేవతలకు మొక్కుబడులను సమర్పించుటకు మేడారంవెల్లిన భక్తులకు సౌకర్యాలులేక అవస్థలు పడుతున్నారు. తాగునీరు లేక బయట నుంచి మినరల్ వాటర్ క్యాన్లను తెచ్చుకుని అవసరాలను తీర్చుకుంటున్నారు. అధికారులు మేడారం వైపున చూడక పోవడం ఆర్ డబ్ల్యూ,ఎస్ అధికారులు ఏర్పాట్లను చేయక పోవడం ఏమాత్రం బాగా లేదని జాతరకు వచ్చిన భక్తులు ద్వజ మెత్తుతున్నారు. భక్తుల అమాయకత్వాన్ని ఆసరాగ చేసుకుని అధికధరలకు వ్యాపారులు నీళ్లను విక్రయిస్తున్నారు. కోళ్లను, మేకలను కటింగు చేసెవాళ్లు చేతికందినంత తీసు కుంటున్నారు. కన్నెత్తిచూడని ఐటిడీఏ! మినిజాతర ఏర్పాట్లను పరశీలించుటకు ఐటిడీఏ అధికారుల బాద్యతకూడ ఉందని పదేపదే మంత్రికూడ తెలిపారు. అయినప్పటికి రాకపోవడం జాతరపనులపై ఏ పాటిశ్రద్ధ ఉందోతెలుస్తుంది. వాళ్ల చేపట్టే పనులు కూడాఉన్నాయి. పట్టింపు లేకుండా పోవడం ఏమాత్రం బాగాలేదని విమర్సలు వస్తున్నాయి. అమయ్ కుమార్ పీ ఓ గాఉన్నప్పుడు మినిజాతర పనులను భుజాన వేసుకున్నట్లుగా అధిచారులను వెంటబెట్టుకుని వారానికోసారి వచ్చిపరశీలిచేది. పారిశద్ధ పనులుభేష్ ! పారిశుద్ధపనులు మాత్రం బాగా చేస్తున్నారు. జిల్లాఅధిచారి మూడురోజులుగ మేడారం పై దృష్టిపెట్టారు.పంచాయతీకార్యదర్సితొ కలసి జాతర పరిసరాలు గద్దెలు భక్తులు తిరిగే ఏరియాలలో ఫినాయిల్ చల్లిస్తున్నారు. పారిశుద్య పనులు మిని జాతరకు శుభ్రతా పరిశుభ్రతా పాటించాలని భక్తులకు సూచించుతున్నారు. రోడ్లన్ని చెత్తా,చెదారం లేకుండా ఉండటం చాలాబాగుంది.

## ఏటూరునాగారం వార్త

# అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాథుడి కళ్యాణం

రామాలయంలో ప్రత్యేక పూజలు

నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు



**ప్రభాతవార్త ఏటూరునాగారం:** మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో భోగి పర్వదినాన పురస్కరించుకొని సోమవారం గోదాదేవి రంగనాదుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ కత్రును ప్రధాన అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ వేద పండితులు మణికంఠ శర్మ కృత్తిక శర్మ కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ధనుర్మాసంలో ఈ గోదాదేవి కల్యాణం నిర్వహించడం ఎంతో శుభప్రదమైందని అన్నారు. అష్టోత్తర నామ పూజలు తిరుప్పావై మంత్ర అష్టోత్తర నామావళి జరిపించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు తాడూరు రఘు అల్లి శ్రీనివాస్ మెరుగు వెంకటేశం తాటి కృష్ణ భాస్కర్ బాబు పాల్గొన్నారు.

# పొగమంచుతో నిండిన రోడ్లు

..ఇబ్బందులతో వాహనదారులు

**చండూరు రూరల్,జనవరి13,ప్రభాతవార్త:** చండూరు మండలంలో సోమవారం పొగమంచు కురవడంతో రోడ్లు కనబడక వాహనదారలు ఇబ్బంది పడ్డారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక వాహనచోదకులు ఇబ్బంది పడుతూ డ్రైవింగ్ చేయాల్సివచ్చింది.ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వెళుతున్నారు.ఉదయం 6 గంటలు మొదలుకొని 10 గంటలవరకు పొగమంచు కారణంగా వ్యవసాయ కూలీలు,వివిద పనులపై బయటకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకుంటూ వెళ్లారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో నెమ్మదిగా వెళ్లక తప్పలేదు.కాగా ప్రజలు చాలావరకు ఇబ్బందితో చలితో ఇంట్లోనే ఉంటున్నారు. కాగా భోగి పండుగ రోజు ఉదయం రోడ్లమీద ప్రజలు కనబడలేదు. పొగమంచుతో తడిచిపోతున్నారు.చలిమంటలు వేసు కుంటుంటే మంచు కురవడంతో ప్రజలు ఆశ్చర్యపోతూ ఇలాంటి మంచు ఎప్పుడూ కురవలేదని,ఉదయం మొదలయ్యే మంచు 10 గంటలైనా తగ్గకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చలి మంటలకు బదులుగా మంచుపొగ కమ్మడంతో భోగిమంటలు ఎవరూ వేయలేదు.

# గౌడ ఉద్యోగుల ఆర్థిక సహాయం

*కట్టంగూర్, జనవరి 13, ప్రభాతవార్త*



కట్టంగూర్ గౌడ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం కట్టంగూర్ పట్టణ కేంద్రానికి చెందిన ఇటీవల మృతి చెందిన గుండగోని పద్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. కుటుంబానికి 15 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ కంట్రోలర్ ఐతగోని రాములు, విశ్రాంత ఉపాధ్యాయులు యర్కల సత్తయ్య, చేనగోని శ్రీనివాస్, పోలగోని రవికుమార్ గౌడ్, ఐతగోని సైదులు గౌడ్, పోగుల నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందం

### -పాడి పరిశ్రమ అభివృద్ధికి పాటుడాలి

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త

గ్రామాల్లో అంతరించి పోతున్న మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలో శాంతిసేన రైతు పర్వస్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువుల అందాల పోటీల కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గేదెలను, పాడి ఆవులను, అనేక జాతులకు చెందిన పశువులను కుక్కలను, కోళ్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పాడి పరిశ్రమ కూరగాయాల పెంపకం అంతరించిపోతుందని గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి కోసం పాడి పరిశ్రమ కోళ్ల పెంపకం చేపల పెంపకం వంటి ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని, చేలలో చిలకల్లో కూరగాయల మొక్కలను పెంచుకొని కుటుంబాలకు కొంత సహకారంగా ఉండాలని ప్రతి వస్తువు కొనుక్కొనే విధంగా కాకుండా పాలు గుడ్లు కూరగాయాలు కోళ్లు వంటి వాటిని ఇళ్లలోనే సమకూర్చుకోవడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం పడదని సూచించారు. అంతరించిపోతున్న సంస్కృతిని శాంతి సేన రైతు పరపతి సంఘం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గర్శకం అని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, వ్యవసాయ శాఖ ఏడీప రాంరెడ్డి, వెటర్నరీ డాక్టర్ నర్సింహారెడ్డి, ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, చిలువేరు కుమారస్వామి, కౌన్సిలర్లు ములుకల వినోద సాంబయ్య, వేముల సాంబయ్య, ఎలకంటి విజయ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, నర్సంపేట మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, మాజీ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ హరిబాబు, హెచ్‌ఎం టీవీ యాంకర్ రాములు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి పేరాల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆవుల పోటీలలో ప్రథమ బహుమతి పొందిన గొల్లపూడి కృష్ణకు రూపాయలు 10116లు, ద్వితీయ బహుమతి పొందిన సాదుల ముత్తిలింగంతో పాటు ఇతర విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు ప్రధానం చేశారు.




# నర్సంపేటలో అలరించిన పశువుల అందాల పోటీలు

నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో శాంతిసేనా రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల అందాల పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. 1985 నుంచి నేటి వరకు అంటే 45 సంవత్సరాల పాటు నిరాటంకగా ఈ అందాల పోటీలను నిర్వహించడం పలువురు ప్రశంసించారు. పోటీలలో ఆవులు, జోడెద్దులు, గేదెలు, పొట్లేల్లు, కుక్కలు, పిల్లులు, కోళ్ళ, ఇలా పలు రకాలకు చెందిన పశువులను ఎంతో అందంగా తయారు చేసి పోటీలకు తీసుకొచ్చారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన రైతులతో పాటు పలు పశువుల ప్రేమికులు జంతుప్రియులు వారు పెంచుకుంటున్న పశువులను పోటీల్లో నిలిపారు. రక రకాల జంతువులతో హైస్కూల్ గ్రౌండ్ పలువురిని ఆకట్టుకుంది. ఈ పోటీలను తొలకించడం కోసం డివిజన్ వ్యాప్తంగా వందలాది మంది వచ్చారు. ప్రధానంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ పోటీలకు విశిష్టతిదిగా రావడం పలువురిని ఆకట్టుకున్నాయి. న్యాయనిర్ణేతులు పశువులన్నింటిని పరిశీలించి విజేతలను ప్రకటించారు. శాంతి సేనా రైతు సంఘం తరుపున నగదు పురస్కారాలతో పాటు శీల్డులను అందజేశారు.





# 40 క్వింటాన్ల వేరుశనక్కాయ ఓ అధికారి కథ

### -40క్వింటాన్ల సబ్సిడీ వేరుశనక్కాయ ఆమ్ఫట్

### -ఆగ్రోసెంటర్ వ్యవసాయ అధికారి కుమ్మక్కు...!

### -అందని ద్రాక్ష పండులా అన్నదాతలకు అన్ని కష్టాలే

### -బాధ్యులపై చర్యలు తీసుకోవాలి మండల రైతులు

నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త

అన్నదాతలకు అందాల్సిన సబ్సిడీ వేరుశనక్కాయ (పల్లికాయ) ఆగ్రో సెంటర్ ఓ వ్యవసాయ అధికారి కుమ్మక్కై ఆఫంట్ అనిపించిన కథ సంఘటన నల్లబెల్లి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయన సమాచారం మేరకు ఈ ఆంఫట్ సంఘటన తెలిసింది. గత 2022-2023 సంవత్సర కాలంలో అప్పటి ప్రభుత్వం అన్నదాతలకు నూటికి నూరు శాతం సబ్సిడీతో విత్తనాల కోసం వేరుశనక్కాయ అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ వ్యవసాయ శాఖ ద్వారా ఆయా మండలాలకు అవసరమైనన్ని క్వింటాళ్ల విత్తనం వేరుశనక్కాయలను పంపించింది. ఈ నేపథ్యంలో నల్లబెల్లి మండలానికి గాను 40 క్వింటాళ్ల వేరుశనక్కాయ అన్నదాతలకు ఇచ్చేందుకు రాగా ఆగ్రోసెంటర్ ద్వారా రైతులకు అందచాలని నిబంధన ఉన్నట్లు సాకుగా చూపి ఆగ్రో సెంటర్‌తో పాటు అప్పటి మండల వ్యవసాయ అధికారి కుమ్మక్కై ఎలాంటి పర్మిట్లు(అనుమతులు) లేకుండా అటు రైతులకు అందించకుండా ఆంఫంట్ చేసినట్లు మండలంలోని గ్రామాలలో ఈ సంఘటన దావణములా వ్యాపించి పలువురు రైతుల నోటబయటపడింది. దీంతో 40 క్వింటాళ్ల వేరుశనక్కాయ ఓ అధికారి కథ అని మండలంలోని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్నదాతలకు ఎలాంటి సబ్సిడీలు, పథకాలు అందకుండా ఇటు అధికారులు అటు మధ్యవర్తులు అందని ద్రాక్ష పండులా చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆంఫట్ సంఘటనతో 2023-24 సంవత్సరంలో సంబంధిత శాఖ రైతులకు అందించాల్సిన



సబ్సిడీ వేరుశనక్కాయను ఆపివేసింది. దీనిపై సంబంధిత జిల్లా వ్యవసాయ అధికారితో పాటు కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించాలని ఈ ఆంఫట్ సంఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ 40 క్వింటాళ్ల వేరుశనక్కాయను రికవరీ చేసి అర్హులైన రైతులకు అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# పశువులకు ఉచితంగా మందుల పంపిణి

### -అభినందించిన ఎమ్మెల్యే

నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం పట్టణంలోని బాలుర హైస్కూల్‌లో నిర్వహించిన పశువులకు పట్టణానికి చెందిన అశోకమెడికల్



స్టోర్ యజమాని వరంగంటి ప్రభాకర్ పశువులకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. పట్టణంలో మెడికల్ స్టోర్‌ను నిర్వహిస్తున్న ప్రభాకర్ ప్రతి సంవత్సరం పోటీలకు వచ్చే పలు రకాల పశువులకు ఉచితంగా మందులు పంపిణి చేస్తుంటారు. ఈ సందర్భంగా సోమవారం రూపాయలు 2.50వేల విలువ చేసే మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మందుల స్టాల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రభాకర్‌ను అభినందించారు. ఉచితంగా మందులు పంపిణి చేయడం ఎంతో అభినందనీయమన్నారు.

# విద్యార్థుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో విద్యార్థుల ఆధ్వర్యంలో బాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన చిరుతం సాయిరామ్ అనే విద్యార్థి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ



మేరకు అతనితో పాటు చదువుతున్న జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ అద్యపకులు, విద్యార్థులు సాయిరామ్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూ.17వేల రూపాయలతో పాటు 20 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫేసర్ మస్తాన్, కొమురవెల్లి సంతోష్‌కుమార్, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-అనారోగ్యంతో ఉన్న మిత్రునికి ఆర్థిక సహాయం....

అలాగే చెన్నారావుపేట గ్రామానికి చెందిన యాట అజయ్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాదపడుతున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న జాగృతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి మిత్రులు అనారోగ్యానికి గురైన మిత్రున్ని పరామర్శించారు. తమవంతు సహాయంగా రూపాయలు 20వేలు ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కెంచ ప్రవీణ్, అన్న బీరేంద్ర, పులిచేరు రాజేందర్, వల్ల వేణు. పల్లకొండ తిరుపతి, వైనాల రాజేందర్, రాజు, గాదెగోని రాజు, దొడ్డ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం రమాదేవి, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త

బీఆర్ఎస్ సీనియర్ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని నల్లబెల్లి ఒకటవ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కలిసి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ది వారికి బోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఈ సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా వారికి శుభములు కలుగాలని ఆకాంక్షించారు. వీరితో పాటు నర్సంపేట బీఆర్ఎస్వీ పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమత్ పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ గోర్ బంజారా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

జనవరి 13, (ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

గ్రేటర్ వరంగల్ పరిధి 42 వ డివిజన్ రంగశాయిపేటలో సేవాలాల్ మహారాజ్ గోర్ బంజారా పరపతి సంఘం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. రంగశాయిపేట సేవాలాల్ మహారాజ్ గోర్ బంజారా సంఘం అధ్యక్షులు గుగులోతు విజయ్ ఆధ్వర్యంలో సంఘం కోశాధికారి ధారావత్ సుందర్ ఇంటి వద్ద ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముందుగా సంఘం ముఖ్య సలహాదారు ఇస్లావత్ రాగ్యానాయక్ సేవాలాల్ మహారాజ్ కి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 43వ మరియు 40వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ మరియు మరుపల్ల రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బంజారా సంఘం సభ్యులు క్యాలెండర్ రూపొందించడం అభినందించ దగ్గ విషయం అన్నారు. గోర్ బంజారాలంతా ఐకమత్యంగా ఉండి సంఘం అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో బంజారా సంఘం హనుమకొండ అధ్యక్షులు మరియు సభ్యులు వీరన్న నాయక్, సజ్జన్ నాయక్, అర్పిత నాయక్, కేవీఎల్ రాజేందర్ మరియు నాయకులు కర్నే రవీందర్, కొమురెల్లి యాదవ్, సంఘం గౌరవ అధ్యక్షులు హరి సింగ్, కోశాధికారి ధారావత్ సుందర్, కన్వీనర్ భూక్య వినయ్, బానోతు రవి, గూగులోతు స్వామి, భూక్య శ్రీనివాస్, సోమన్న, రాజు, సురేష్, దేవేందర్, భూక్య వీరన్న, నరేష్ ,యాక్య మరియు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి వెళ్లే ఇంటి యజమానులు జాగ్రత్తలు పాటించండి

### హనుమకొండ సిఐ సత్యనారాయణ రెడ్డి

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త



అన్ సంక్రాంతి పండుగ పురస్కరించుకుని నగరంలోని తమ తమ ఊళ్ళకు వెళ్లే ఇంటి యజమానులు కొన్ని జాగ్రత్తలు పాటించాలని హనుమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రధానంగా ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు బంగారం మరియు డబ్బులు బ్యాంకు లాకర్ల లో పెట్టి వెళ్లాలని అలాగే ఇంటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు బిగించాలని సూచించారు. తమ ఇంటికి పేపర్ మరియు పాల ప్యాకెట్ వేసే వాళ్ళకి మీరు వచ్చేవరకు వేయవద్దని చెప్పాలని సూచించారు. మెయిన్ డోర్ తాళం వేసేటప్పుడు తాళం కనిపించకుండా డోర్ కట్టిన వేయాలని ఇంటి మెయిన్ గేటు కూడా తాళం కనిపించకుండా వేసుకోవాలని తెలిపారు. అలాగే మీరు ఇంటికి వచ్చేవరకు ప్రతిరోజు మీ ఇంటి పక్క వారిని మీ ఇంటి యొక్క తాళలను చెక్ చేసుకోమని పని మనుషులని కూడా రోజు ఇంటి ముందు శుభ్రం చేసి ముగ్గులు వేయాలని ఇంటిపై నిఘా ఉంచాలని చెప్పాలని సూచించారు. మీరు వచ్చేవరకు ప్రతిరోజు మీ ఇంటిని మనుటరింగ్ చేసుకుని ఏదైనా అనుమానం ఉంటే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి.

### ఆరుగురు వ్యక్తులు, ఏడు సెల్ ఫోన్లు, కారు, బైక్ నగదు స్వాధీనం. స్థానిక ఎస్సై జక్కుల పరమేష్.

శాయంపేట, జనవరి 13,(ప్రభాతవార్త:

పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ ఒక పేర్కొన్నారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట మండలం గంగిరేణిగూడెం శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వారి దగ్గర నుండి రూ. 9940,కారు, బైకు, 7 సెల్ ఫోన్లు స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై జక్కుల పరమేశ్ తో పాటు ఏఎస్ఐ కుమారస్వామి హెడ్ సి మాధవరావు పోలీసులు ప్రసాద్, ఖలీద్, శ్రీధర్,శ్రీశైలం పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలఅభివృద్ధి

బచ్చన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలఅభివృద్ధి అని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి అన్నారు. సోమవారం ఎంపి నిధులతో ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోవనగిరి ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి చొరవతో హైమాక్స్ లైట్స్ ఏర్పాటుచేయించిన చేర్యాల వ్యవసాయ మార్కెట్



చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి, మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నూకలబాల్ రెడ్డి ఆధ్వర్యంలో వివేక్‌నగర్ గ్రామప్రజల కోరికమేరకు ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపి నిధులు మంజూరు చేయించి హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయించడం జరిగింది. ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు, ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వంగ సురేందర్‌రెడ్డి, బొడ్డుయాదయ్య, గొడుగు కనకరావు, చావన్ నరేష్, పండుగ సుధాకర్, వంగశ్రీనాథ్ రెడ్డి, పుట్టస్వామి, కరుణాకర్ రెడ్డి, గొడుగు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి, స్వామివివేకానంద జయంతి క్రీడా సంబరాలు

తరిగొప్పుల, జనవరి 13 ప్రభాతవార్త :

మకర సంక్రాంతి, స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఉమ్మడి అంకుషాపూర్ గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్ ఆటల పోటీల్లో ప్రథమ బహుమతిగా మాన్సింగ్ తండా, ద్వితీయ బహుమతిగా సివులతండా గెలుపొందారు. వీరికి మొదటి బహుమతి 3వేలు,రెండో బహుమతిగా2వేల రూపాయలు ప్రోత్సాహకులు అందజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు నాగపురి వీరస్వామి గౌడ్ పిఈటీ, వంగమహేందర్, క్రీడాకారులకు గ్రామపెద్దలు, గ్రామస్తులు



ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో భోగి మంటల సంబరాలు

హసన్ పర్తి, జనవరి 13, ప్రభాతవార్త.

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హసన్ పర్తి పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేసిన భోగి మంటలను హసన్ పర్తి వాకర్స్ సంబరంగా నిర్వహించుకున్నారు. సోమవారం ఉదయం 5 గంటల నుంచి ప్రారంభమైన ఈ వేడుకల్లో హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని గత సంవత్సరంలో జరిగిన చెడు తొలగిపోయి రానున్న నూతన సంవత్సరంలో భోగభాగ్యాలు సంక్రమించాలని తలస్తూ మంటలను వెలిగించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ మాట్లాడుతూ ప్రజలందరూ ముఖ్యంగా వాకర్స్ నూతన సంవత్సరంలో తమ ఆరోగ్యాలను కాపాడుకొనుటకు నడకను అలవాటు చేసుకోవాలని సూచించాడు. ఈ వేడుకల్లో డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ,వాకర్స్ సభ్యులు మారపల్లి రామచంద్ర రెడ్డి, పాపిశెట్టి వెంకటేశం, రేబల్లి ప్రకాష్, అరెల్లి వెంకటస్వామి, వేల్పుల సంపత్, బరుపటి వంశీ, దాడి నవయ్య, సతీష్, పప్పుల వెంకటేశ్వర్లు, రాజు, ఎలుక రాజు సదానందం, కందుకూరి సంజీవ్, సుధాకర్, పోతరాజు ప్రభాకర్, బోర్డ్ కిషోర్, కోడలా మురళి, జగదీశ్వర్, జ్యోతి, వైష్ణవి నందు, వర్షిత నందు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ ది అరాచక పాలన

### ప్రశ్నిస్తే దాడులా...

### మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి

పరకాల జనవరి 13 (ప్రభాత వార్త )



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పలేక కాంగ్రెస్ పార్టీ గుండాలు భౌతిక దాడి చేయడానికి ప్రయత్నించి యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం చాలా సిగ్గుచేటని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసిన వారిపై దాడులు చేస్తారా అని ప్రశ్నించారు.

## పండుగ సంబురాలతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి

### 14 వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

పరకాల జనవరి 13( ప్రభాత వార్త )

సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు తీసుకురావాలని పురపాలక సంఘం 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ అన్నారు. పరకాల పట్టణ ప్రజలందరికీ మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు . ఈ ప్రత్యేక పండుగ మన సమాజంలో ఆనందమయ స్ఫూర్తిని పెంపొందింపజేయాలని,అందరికీ మంచి ఆరోగ్యం, శ్రేయస్సు చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు . మన సంస్కృతీ సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి పండుగ. భోగి మంటలు, రంగవల్లులు తెచ్చే సంబురాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలన్నారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ కు కాంగ్రెస్ ప్రభుత్వం నాంది పలుకుతోందని అన్నారు. రాష్ట్రంలోని దాదాపు కోటి మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఈ పండుగ కొత్త వెలుగులు నింపుతుందని అన్నారు.



# యువత ఐక్యమత్యం అభినందనీయం

## - కౌన్సిలర్‌జక్కుల అనిత వేణుమాధవ్

*జనగామ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త :*

యువత ఐకమత్యం నిజంగా అభినందనీయమని జనగామ పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ అన్నారు. సోమవారం భోగి, సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రతిఏటా ఆనవాయితి ప్రకారం యువకులకు నిర్వహించే క్రీడోత్సవాలను జనగామ జిల్లాకేంద్రంలోని ప్రెస్టన్ మైదానంలో శ్రీఆంజనేయయూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టాస్‌వేసి క్రికెట్ ఆడి క్రీడలను ప్రారంభించి విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి వార్డు అధ్యక్షులు ఎండి.కమాలుద్దీన్ అధ్యక్షత వహించగా కౌన్సిలర్ అనిత వేణుమాధవ్ మాట్లాడుతూ మా వార్డు యువత ఐకమత్యం మావార్డుకే కాకుండా మాకు కూడా ఎంతో బలమని అన్నారు. 17వ వార్డు యువత క్రీడల్లో రాణించడమే గాక భవిష్యత్తు జీవితంలో స్థిరపడడానికి ప్రణాళిక బద్ధంగా రాణించాలని, అందుకు తగ్గట్టుగా కృషిచేసి కన్న తల్లిదండ్రులకు, వార్డుకు మంచిపేరు తేవాలని పట్టణంలో 17వ వార్డుకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయయూత్ అధ్యక్షులు , వార్డు ప్రముఖులు, యువకులు బెజాడి కేశవులు, కూరపాటి రాజచంద్ర, కందుల రాజు, మాటూరి శ్రీను, పండుగ సాయి, నిమ్మ రాకేష్, కానుగంటి లక్ష్మణ్, చిగురు నవీన్, మార్క ప్రవీణ్, చింతకిందినరేశ్, సులేఘం రాఘవేందర్, రాఘవుల మహేష్, అముర నరేష్, చిలుకమారి మణి, రాజేందర్‌రెడ్డి, రాజు, ఉదయ్, నూనెనవీన్, ఇటుకల శంకర్, బల్లకరి మహేష్, తాళ్ల శ్రీకాంత్, కరుణాకర్, రాహుల్, చరణ్, సన్నీ, దేవునూరిసాయి తదితరులు పాల్గొన్నారు.



# 16న కలెక్టరేట్ ముందు ధర్నాకు సీపీఎం పిలుపు

## - అండర్‌పాస్ బిడ్జి నిర్మించాలని డిమాండ్

*జనగామ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ ఇండ్లవద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని ఈనెల 16న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం జనగామ మండలం ఎల్లంల, సిద్ధంకి, పెదరామచర్ల గ్రామాలను సిపిఎం బృందం సందర్శించి అండర్ పాస్ బ్రిడ్జినిర్మాణం కోసం ఈనెల 16 కలెక్టరేట్ ముందుజరిగే ధర్నాలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ పసరమడ్ల స్టేజి నుండి హైదరాబాద్ హనుమకొండ రోడ్డు వరకు నిర్మిస్తున్న బైపాస్‌రోడ్ నిర్మాణంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లవద్ద అండర్ పాస్ బ్రిడ్జినిర్మాణం చేపట్టకుండా అటు ఇటు సర్వీస్‌రోడ్ నుండి పోవడానికి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. సక్రమంగా ఉన్నరోడ్డును తొలగించి అటు నుండి ఇటు నుండి వెళ్లాలంటే ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయ అదేవిధంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రయాణికులకు కూడా ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. జనగామ నుండి ఇందిరమ్మ కాలనీ వాసులకు ఏసిరెడ్డి నగర్ డబుల్‌బెడ్ రూమ్ వారికి మూడో విడతఇందిరమ్మ లబ్ధిదారులకు అలాగే ఎల్లంల, పెదరామచర్ల, సిద్దెంకి శ్రీనివాసపురం పెంబర్తి ఓబుల్ కేశపురం పోచన్నపేట గ్రామ ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని రోడ్ కాంట్రాక్టర్, జిల్లా కలెక్టర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, పోత్కనూరి ఉపేందర్, వివిధగ్రామాల పార్టీనాయకులు జి. లక్ష్మీనరసింహారెడ్డి, ఐలయ్య, బండసత్తయ్య, బాలయ్య, యాదగిరి, శ్రీనివాసరెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# హత్యకేసులో నిందితుల అరెస్ట్

*జనగామ, జనవరి 13 ప్రభాతవార్త :*

జనగామలో కలకలం రేపిన హత్యకేసులో ముగ్గురు నిందితులు జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రాంతానికిచెందిన గాండ్ల సంపత్ (20), అదేప్రాంతానికి చెందిన మహ్మద్ హైదర్ (19), పట్టణంలోని వెంకన్నకుంట ప్రాంతానికి చెందిన మార్క లక్ష్మణ్ (23)లను పోలీసులు అరెస్టుచేసినట్లు సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆరునెలల క్రితం జనగామ రైల్వేస్టేషన్‌లో కూలీ పనిచేస్తూ జీవిస్తున్నటువంటి మృతుడు బానోతు వెంకన్న జనగామలోని ధర్మకంచకుచెందిన గాండ్ల సంపత్ మధ్య గొడవ జరిగి ఇద్దరు ఒకరినొకరు కొట్టుకోవడం జరిగింది. మృతుడు బానోతు వెంకన్న సుమారు 15సంవత్సరాల నుంచి జనగామ రైల్వేస్టేషన్‌లో భిక్షాటన చేస్తూ కోతులను ఆడించుకుంటూ జీవనం సాగిస్తుంటాడని, ఈ గొడవను మనసులో పెట్టుకొన్న నిందితులు గాండ్ల సంపత్, మహ్మద్‌హైదర్, మార్క లక్ష్మణ్‌లు తాగిన మైకంలో ఈనెల 11వ తేదీన రాత్రి వినాయక బార్‌లో మద్యం సేవించడానికి, వచ్చిన మృతుడు వెంకన్నకు మద్యం తాగించి వారితోపాటు తీసుకుని వెళ్లి బండరాయితో ఛాతిమీద, కర్రతో మెడ మీద, తలమీద కొట్టి బీర్‌సీసాలతో పొడిచి చంపినట్లు తెలిపారు. తరువాత మృతదేహం గుర్తుపట్టకుండా ఉండేందుకు అతనిపై నిందితులలో ఒకరు బయట పార్కుచేసిన బండినుంచి పెట్రోల్ తీసుకొని వచ్చి మృతదేహంపై పోసి పాక్షికంగా కాల్చివేశారన్నారు. వినాయక బారులోఉన్నటువంటి సీసీకెమెరాల ఆధారంగా కేసును పోలీసులు చేధించినట్లు తెలిపారు. హత్య జరిగిన 24గంటల్లో కేసు ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన దర్యాప్తు అధికారి, ఇన్‌చార్జి నర్మెట సీఐ అబ్బయ్య, ఎస్ఐ చెన్నకేశవులు, కానిస్టేబుళ్లు అరవింద్, మహేందర్, రామకృష్ణ, కృష్ణ, ప్రవీణ్, రాజేష్, జితేందర్‌లను ఏసీపీ కె.పార్థసారథి అభినందించారు. కాగా, నిందితులను జనగామ కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుందని పోలీసులు తెలియచేశారు.

# లక్షడప్పుల వేయిగొంతుల కార్యక్రమం జయప్రదం చేయాలి

*బచ్చన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త :*

ఫిబ్రవరి 7న జరిగే లక్షడప్పుల వేయిగొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఎస్పి జిల్లా కార్యదర్శి పాకాల కుమారస్వామి అన్నారు. బచ్చన్నపేట మండలంలోని ఆలీపూర్ గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న జరగబోయే వేయిగొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలింపురం గ్రామ అధ్యక్షులు చెల్లాపురం శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ పల్లెలో దండోరా వేశారు. అనంతరం ఎంఎస్పి జిల్లా కార్యదర్శి పాకాల కుమారస్వామి మాట్లాడుతూ ఫిబ్రవరి 7 వ తేదీన జరగబోయే వేయి గొంతుకలు లక్షడప్పులు కార్యక్రమంలో ప్రతిఒక మాదిగ బిడ్డ సంకనా డప్పువేసుకొని హైదరాబాద్‌కు తరలిరావాలని మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని అంతిమ లక్ష్యాన్ని నెరవేర్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేసేది తెలంగాణ రాష్ట్రంలోనే అని నిండు శాసనసభలో ఇచ్చిన మాటను నిలుపుకోవాలని, లేనియెడల మాదిగల అగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై దండోరా వెయ్యక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండలఅధ్యక్షులు అల్వాల అనిల్‌కుమార్ మాదిగ, విహెచ్పిఎస్ పాకాల రమేష్‌మాదిగ, సుధాకర్‌మాదిగ, అల్వాల విజయ్‌కుమార్ మాదిగ, గందమాల నాగరాజుమాదిగ, అలింపూర్ సీనియర్ నాయకులు పాకాలమధు, పాకాలరవి, పాకలశేఖర్ మాదిగ, మల్లేష్ మాదిగ, పాకాల నర్సిములు మాదిగ, సత్తయ్య మాదిగ, గందమాల సిద్దయ్య మాదిగ పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ప్రియాంక గాంధీతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

*పాలకుర్తి, జనవరి 13 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ జాతీయ నాయకురాలు, కేరళ రాష్ట్రం వయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ప్రియాంక గాంధీ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమయంలో పాలకుర్తి నియోజకవర్గానికి వచ్చారని, మరోసారి పాలకుర్తిని సందర్శించాలని కోరారు. దీనికి గాను ఆమె సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.



# పోచన్నపేటలో క్రికెట్ క్రీడలు

*బచ్చన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త :*

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పొచ్చన్నపేటలో క్రికెట్ పోటీలను



గ్రామ దాతలు కొయ్యడి శ్రీనివాస్, పోతుల రాములు యాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీర దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అనంతరం గెలిచిన జట్లకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పోతుల రాములు, చింతపండు బాలకృష్ణ, జుకంటి కిష్టయ్య, అరెహరి, బూడిగే నవీన్, గందల శ్రీకాంత్, మేకల ఉపేందర్, కొక్కలకొండ బాబు, అరె గిరి, మనోహర్, నవీన్, నిర్వాహహులు మంద శేషి, ప్రవీణ్ , హరిష్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు...

# భాజాపా మండల అధ్యక్షునిగా ఆవుల శ్రీనివాస్

*తరిగొప్పుల, జనవరి 13 ప్రభాతవార్త :*

భారతీయ జనతాపార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షుడిగా ఆవుల శ్రీనివాస్ యాదవ్‌ను సోమవారం ఏకగ్రీవంగా నియమించారు. ఎన్నికకు సంబంధించిన నియామకా పత్రాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి పార్టీపగ్గాలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడుకి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సాంప్రదాయ బద్ధంగా గోదా కళ్యాణ వేడుకలు

**చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో గోదాదేవి కళ్యాణ వేడుకలు సోమవారం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గుట్టపై శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి జాతర మూడు రోజుల



పాటు జరుగనుంది. ఇందులో భాగంగా తొలి రోజు గోదా కళ్యాణంతో జాతర వేడుకలు ప్రారంభమయ్యాయి. కాగా చెన్నారావుపేట ఎస్ఐ దంపతులు రాజేష్‌రెడ్డి సృజనరెడ్డిలు పట్టు వస్త్రాలు సమర్పించి వేడుకల్లో పాల్గొన్నారు. వీరితో పాటే గ్రామ స్పెషల్ ఆఫీసర్ రణదీప్, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ మల్లం సాగర్, చీకటి వెంకన్న, చీకటి పెద్ద రాజు, పులి ఐలయ్య, అనుముల అశోక్, చీకటి చిన్న రాజు తదితరులు కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో వేడుకలు జరిపించారు. ఆలయ పూజారులు సముద్రాల సుదర్శన చార్యులు రమణాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టి వేదమంత్రాలతో కళ్యాణం జరిపించారు. సంక్రాంతి పర్వదినాన నేడు మహాజాతర ప్రారంభం కానుంది.

## చెన్నారావుపేటలో కవుల ఆత్మీయ సమ్మేళనం

**చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం కవుల ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. తొలి కవి అయినటువంటి స్వర్గీయ కవి అడిశెట్టి ప్రభాకర్ జయంతిని పురస్కరించుకొని చెన్నారావుపేట నివాసి చిప్ప



జగదీష్(ములుక సాంబయ్య) ఇంటి ఆవరణంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ప్రస్తుత కవి రచయిత కళాకారుడు వరంగల్ అన్వర్ మాట్లాడుతూ స్వర్గీయ ప్రభాకర్ సామాజిక స్పృహతో రాసిన ఎన్నో కవితలు నేటికి మరిచిపోలేమన్నారు. అలాగే అభిషేక్ ప్రభాకర్ ఎంతో సులభ రీతిలో కవితలు రూపొందించారని ఆయన యొక్క ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కవులు బండారి రాజ్‌కుమార్, కేతిరెడ్డి యాకుబ్‌రెడ్డి, చిట్ల ప్రేమ్‌కుమార్, పుచ్చ కుమారస్వామి, వడ్లకొండ దయాకర్, మాజీ జడ్పిటిసి జన్నుతుల రాంరెడ్డి, తండ హరీష్; నాగేశ్వర్, తాటి హరీష్, కుమారస్వామి, కార్తిక్, రాజు, ముదురు గౌతమ్, తీగ సత్యనారాయణ, చందుల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## భోగి మంటల్లో రైతు వ్యతిరేక నల్ల చట్టల ప్రతులు దగ్ధం

**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

భోగిమంటాల్లో రైతు వ్యతిరేక నల్ల చట్టాల ప్రతులను ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అఖిల భారత రైతు సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు గట్టి కృష్ణ దగ్ధం చేశారు. సోమవారం నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్లో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారులకు వచ్చినటువంటి బిజెపి మోడి ప్రభుత్వం ఆనాడు రైతులకు ఇచ్చినటువంటి హామీలను పూర్తిగా విస్మరించిందని తిరిగి దేశ రాజదాని సరిహద్దు ప్రాంతంలో రైతాంగం ఉద్యమిస్తూ రైతు ఉద్యమ నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాలే గత 46 రోజులుగా ఆమరణ నిరహార దీక్ష చేస్తున్నప్పటికీ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గాని ప్రధానమంత్రిగాని, హోమ్‌శాఖ మంత్రులు గాని ఎవరు రైతన్న ఉద్యమం పట్ల స్పందించకపోవడం తీవ్రమైన బాదాకరమని దేశానికి అన్నం పెడుతున్న రైతు నేడు నల్ల చట్టాల వలన ఆత్మహత్యల పాలవుతున్నారని తక్షణమే రైతుల ప్రయోజనాలను నష్టం కలిగిస్తున్నటువంటి కార్పొరేట్ శక్తులకు మేలు చేస్తున్నటువంటి రైతు చట్టాలను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతీశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, అఖిల భారత రైతు సంఘం నాయకులు రమేష్, ఆకుతోట రాజు, ఎడ్ల రాజేశ్వర్, ఎర్రబెల్లి నర్సయ్య, కలకోట్ల కుమార్, ఐఎఫ్‌టియు నాయకులు ఏసబోయిన ఐలన్న, ప్రదీప్, పీవోడబ్ల్యూ నాయకులు, విజయ, వీరలక్ష్మి, సులోచన, సావిత్రి, సుజాత, నిర్మల, లింగమ్మ, ప్రగతీశీల యువజన సంఘం జిల్లా నాయకులు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ వర్గీకరణకై డప్పులతో దరువు

**చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణకై డప్పులతో దరువు వేయాల్సిన సమయం ఆసన్నమైందని ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు మేకల సదానందం, డప్పు



సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ల సునిల్ అన్నారు. ఈ మేరకు డివిజన్ అధ్యక్షులు అబ్బదాసి వెంకన్న ఆధ్వర్యంలో మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం డప్పులతో దరువు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు ఇప్పటికే సుప్రీం కోర్టు పచ్చ జెండా ఊపిందన్నారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా వచ్చే నెల 7న హైదరాబాద్‌లో వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. ఇందుకోసం మాదిగ కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఒంటరి రాములు, సదిరం రాజు, మేకల రాజు, మదాసి కొమురయ్య, జన్ను సాంబయ్య, గన్నారపు మల్లయ్య, మదాసి సారయ్య, బిక్షపతి, దయాకర్, సుంకరి రాజు, రాకేష్; పాల్గొన్నారు.

## సిపిఐ కాలనీలో ముగ్గుల పోటీలు

**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నర్సంపేట పట్టణంలోని సిపిఐ కాలనీలో ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కవిత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంజాల రమేష్ పాల్గొని మాట్లాడుతూ శ్రమైక్య జీవన సౌందర్యంలో భాగంగానే జనవరి మాసంలో వచ్చే సంక్రాంతి పండుగ ప్రకృతి ఆరాధన, ముగ్గులు, గొబ్బెమ్మలతో, అల్లుండ్లు, కూతుళ్లతో ప్రతీ గ్రామీణ కుటుంబంలో సంతోషాలు వెల్లివిరుస్తుందన్నారు. ఆధునిక సమాజంలో పండుగలు జరుపుకుంటున్న నేడు ఆ నిండుదనం కోరవడుతుందన్నారు. రైతు కూలీలు ఘనంగా జరుపుకునే ఈ పండుగ రోజు ముగ్గుల పోటీలు జరగడానికి సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మొదటి బహుమతి ఐత శ్రీకళ, రెండవ బహుమతి గడ్డం సంతోష్, మూడవ బహుమతి శ్రీలతలకు షీల్డ్‌లు నగదు బహూకరించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరికి ప్రైజ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్కపెల్లి రమేష్, జిల్లా మహిళా కార్యదర్శి చంద్రకళ, చింతకింది కుమారస్వామి, గోవర్ధనాచారి, మునేశ్వర్, యాదయ్య, వెంకన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,**

## శ్రీరాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**నల్లబెల్లి,, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో దక్షిణాయన పుణ్యకాల



మేమంత రుతౌ పుష్య మాస పౌర్ణమి సోమవారం శివారుద్ర నక్షత్ర భోగి పర్వదిన శుభ దినం సందర్భంగా వేకువ జామునుండి వందలాది మంది భక్తులు శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ఆలయం ప్రాంగణమంతా హర హర మహాదేవ నామస్మరణతో మార్మోగింది. భక్తులు బాల త్రిపుర సుందరీదేవి, శ్రీరాజరాజేశ్వరిమాత, శ్రీరాజరాజేశ్వరస్వామిలకు ప్రత్యేక అర్చనలు చేశారు

## శాస్త్రీయ ఆత్మీయ పలకరింపును ఆచరించాలి

**నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

ప్రతి కుటుంబంలో ప్రాచీణ బౌద్ధ శాస్త్రీయ ఆత్మీయ పలకరింపును ఆచరించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ములుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డా.జగదీశ్వర్ పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ జన్ను ప్రభాకర్ ఇటీవల గుండెపోటుతో



మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని బౌద్ధ శాస్త్రీయ ఆత్మీయ పలకరింపుగా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడుపుసల్ల పేరుతో మృతుల కుటుంబాలను మధ్యానికి బానిస చేయవద్దని ఆ కుటుంబానికి ఆర్థిక చేయూత అందించడంతో పాటు బలవర్ధకమైన ఆహారాన్ని అందించి మేము ఉన్నామంటూ ధైర్యం చేకూర్చాలన్నారు. మరణం అనేది ప్రతి కుటుంబంలో సహజమని ఆ మరణ సంఘటనను గుర్తు చేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేయకూడదన్నారు. మరణించి వ్యక్తి కుటుంబ సభ్యులకు పండ్లు, పండ్ల రసాలు, డ్రైఫ్రూట్స్‌తో పాటు చల్లతో కడుపు చల్ల చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లెపల్లి రఘువరణ్, గాదె ఇసాక్ స్వేరో, రఘుపతి, కొర్ర రమేష్, వినయ్‌స్వేరో, పరికి రత్నం, మాజీ ఎంపిటిసి జన్ను జయరావు, కొండి అశోక్, మృతుని కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో మారు మ్రోగనున్న శివ నామం

**ఆలయ అభివృద్ధి కోసం దాతల సహకారం**

**చైర్మన్ ఆధ్వర్యంలో ముందుకొస్తున్న దాతలు**

*చిట్యాల, జనవరి 13 ప్రభాతవార్త:*

శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కదలదు.. అనే నానుడి మండలంలోని నవాబుపేట గ్రామంలో ప్రత్యక్ష సాక్షులుగా నిలిచాయి. ఆలయ అభివృద్ధి కోసం దాతలు పోటీపడి ముందుకు రావడం శివుడి ఆజ్ఞగా గ్రామస్తులు భావిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని నవాబుపేట గ్రామంలో పురాతనంగా ఉన్న శివాలయ అభివృద్ధి కోసం మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఉపక్రమించారు. ఆలయానికి పునరుద్ధరణ పనులు చేపట్టి గ్రామ ప్రజల సంక్షేమానికి శివుడు సర్వదా సహకరించాలని, వారి ఆశీస్సులు గ్రామం పై ఉండాలనే సంకల్పంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాతల దాతృత్వం కోసం సోమవారం



ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చైర్మన్ రత్నాకర్ రెడ్డి విజ్ఞప్తులు చేశారు. ఆలయ పూజారి రఘునందన శర్మ ఆధ్వర్యంలో దాతల వివరాలను సేకరించారు. శివుడి ఆశీస్సులు తమపై ఉండాలనే సంకల్పంతో దాతలు శివుడి ఆజ్ఞతో దారులు చూసుకుంటూ ముందు వరుసలో నిలిచారు. గ్రామానికి చెందిన పప్పు శ్రీనివాస్ రూ 63 వేలు ప్రకటించి ముందు వారసలో నిలిచారు. అలాగే పప్పు సాంబయ్య రూ 51 వేలు , గువ్వల స్వరూప రూ 30 వేలు, దేవుని సంపత్ రూ 30 వేలు, దానవేణి భద్రయ్య రూ 30 వేలు వీరితోపాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో శివాలయ పునరుద్ధరణ పనుల కోసం తమవంతుగా సహకరిస్తామని ముందుకు రావడం విశేషం. గ్రామస్తులతో పాటు విదేశాలకు వెళ్లిన ఎన్నారైలు, వివిధ హోదాల్లో స్థిరపడ్డ శివుడి భక్తులు ముందుకు రావాలని చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు మోతుకూరి నరేష్, సర్వశరత్, తీగల నాగరాజు, బొమ్మ శంకర్, అనగాని రాజయ్య, సాద రాజేష్, సాదా రమేష్, పర్లపల్లి ఓదేలు, కలికోట రాజ పోశయ్య, కోశాధికారి రాఘవరెడ్డి లు కోరారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతూ దైవ కార్యము కోసం సహకరించరాదని, సంతోష వాతావరణంలో శివుడి ఆలయాన్ని పునరుద్ధరించుకునేందుకు గ్రామస్తులు ముందుకు రావాలని కోరారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*భూపాలపల్లి రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:*



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు క్యాతరాజు సతీష్ ఆధ్వర్యంలో సోమవారం 25 వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి. రాజకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ముఖ్యంగా క్రీడల్లో చదువులో రాజకీయాల్లో వారి పాత్ర చాలా ముఖ్యమైనది మహిళలు వారిలో ఉన్న ప్రతిభను చాటి చెప్పినందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృతారాజు సతీష్ కు మరియు 25వ సిపిఐ వార్డు శాఖకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గెలుపొందిన విజయదలకు బహుమతులు అందజేశారు.. మాజీ కౌన్సిలర్ రేగుల రాకేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా సమితి సభ్యులు చంద్రమోళి, శ్రీకాంత్, జోసఫ్, డిహెచ్పిఎస్ జాతీయ సమతి సభ్యులు లావణ్య, వార్డు సహాయ కార్యదర్శి యాకోబు పాష, రజిత, నాగచందన, కాలనీ ప్రముఖులు తిరుపతి రెడ్డి, రాజు శ్రీధర్ స్వామి మహేష్ నిరంజన్ తిరుమల చారి తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ, గణపురం ఎస్ఐ దంపతుల పూజలు

*గణపురం జనవరి 13 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పౌర్ణమి సోమవారం సందర్భంగా భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మమత దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి నందీశ్వరుని పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రుద్రాభిషేకం లో సిఐ నరేష్ కుమార్ గౌడ్, ఎస్ ఐ రేఖ అశోక్ మమత దంపతులు పాల్గొన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సంక్రాంతి భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి క్యూలైన్ లో స్వామివారిని దర్శించుకున్నారుపూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

## గాజర్ల రఘుపతి గౌడ్ జ్ఞాపకార్థం టీషర్ట్ ల బహుకరణ

*గణపురం జనవరి 13 ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రానికి చెందిన గాజర్ల రఘుపతి గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ్ సోమవారం క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను బహుకరించారు. క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ లను పంపిణీ చేసిన సందర్భంగా చింటూ గౌడ్ ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో క్రికెట్ టీం సభ్యులు నిమ్మ సురేందర్, తాళ్లపల్లి సాయి వర్ధన్, ఎండి ఇమ్రాన్, ఎండి వాజిత్, ఎండి .ముజ్జు,సోను, రోహన్, బబ్లు,తాళ్లపల్లి శివ, అఖిల్, వాంకుడోతూ గణేష్, కార్తీక్, రాపర్తి సాయిరాం, రాజు, హఫీజ్ పాల్గొన్నారు.

## కాసింపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్

*భూపాలపల్లి రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:*

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని కాసింపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాల్ పల్లి జంగేడు పి ఏ సి ఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్ మరియు భూపాలపల్లి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ బండారి సంపూర్ణ రవి పాల్గొని క్రీడాకారులకు బహుమతులు ప్రధాన ఉత్సవం చేయడం జరిగింది, మేకల సంపత్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని మనస్ఫూర్తిగా కోరుతూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జి గా సీనియర్ క్రికెట్ క్రీడాకారులు పోలవేని అశోక్ యాదవ్ పర్యవేక్షణలో క్రీడలు నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతిగా సంఘం శ్రీను టీం ద్వితీయ బహుమతి కోడూరు మహేందర్ టీం గెలుపు పొందడం జరిగింది. బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పోలవేణి మహేందర్ యాదవ్ , ఉపాధ్యక్షులు సామల హరీష్ ,మామిడి కుమార్ పొనుగోటి రమేష్ క్రీడాకారులు కేక్కర్ల రాజు గౌడ్ ,సతీష్, క్రిష్ణ, అనిల్, చల్లూరి మహేష్, జాడి రాజు,రమేష్, రవితేజ , భిక్షపతి, సాయి, అనిల్, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను దిగ్విజయంగా విజయవంతం చేయడం జరిగిందని యూత్ నాయకులు తెలిపారు.



**జయశంకర్ వార్త**

## జాగృతి ఆధ్వర్యంలో భోగి సంబరాలు

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రెడ్డికాలనీలో భోగి సంబురాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాడ కమల ,చీకటి గణేష్, బద్దెల వంశీ , వినయ్ నాయక్, గెల్లి హరీష్ , శరత్, శివప్రసాద్ రెడ్డి,ఆదిత్య , రామన్, సాయి, చరణ్, కాలని వాసులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భోగి వేడుకలు

*ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో*



తెలంగాణ రాష్ట్ర ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే పండుగలలో ఒకటైన సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకొని తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా సంబరాలను జరుపుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకునే సంక్రాంతి వేడుకల్లో భాగంగా సోమవారం భోగి పండుగను తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పండుగ లో భాగంగా ఇంటింటా పిండి వంటలు చేసుకుని కుటుంబ సభ్యులంతా నూతన వస్త్ర ధరించి భోగి వేడుకలను కన్నుల పండుగ జరుపుకున్నారు. మహిళలు వారి ఇళ్ళ ముందు రంగు రంగుల ముగ్గులతో రంగవల్లులను వేసి అలరించారు.

## కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు

**క్షేత్రస్థాయికి చేరుకున్న వైనం**

**రిజర్వేషన్ ల ప్రకటన వరకు వేచి చూస్తున్న అధిష్టానం**

*చిట్యాల, జనవరి 13 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ లో వర్గ పోరు తీవ్రమై చివరి అంకానికి చేరుకుంది. జిల్లా, మండల నాయకులు గ్రూపులుగా విడిపోయి ఆధిపత్యం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అధిష్టానం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ, చివరికి ఏకం చేయడానికి సమయం కలిసి రావాలని చూస్తున్నట్లు తెలుస్తుంది. నాయకుల మధ్య ఏర్పడ్డ సమన్వయ లోపాన్ని , అన్వేషిస్తూ కారణాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. నాయకుల మధ్య ఏర్పడిన సమన్వయ లోపాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధిష్టానానికి తప్పనిసరిగా మారింది. వివరాల్లోకి వెళితే ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ విభాగంలో జిల్లా, మండల నాయకుల ఎన్నికపై సరి అయిన స్పష్టత లేక నాయకులు నైరాశ్యానికి గురై చివరికి వాట్సప్ గ్రూపుల లో పోస్టులు పెట్టే పరిస్థితికి దిగజారడం విస్మయానికి గురిచేస్తుంది. అయితే కేవలం ఎస్సీ కమ్యూనిటీ నాయకత్వలోపములో లోపించిన వివాదం మండల పార్టీలోనూ సైతం నెలకొని ఉందని పలువురు నాయకులు , కార్యకర్తలు, అభిమానులు చర్చించుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే నాయకుల మధ్య సమన్వయం లోపించడం వల్ల పార్టీకి పెద్దగా నష్టమేమీ లేదని, త్వరలో నాయకుల మధ్య ఏర్పడిన నైరాశాన్ని తొలగించేందుకు పెద్దగా సమయం పట్టదు అని నాయకులు చెప్పకనే చెబుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పని చేసిన దండు రమేష్ ఎస్సీ విభాగంలో జిల్లా అధ్యక్షుడిగా 2017 నుండి పనిచేస్తున్నట్లు చెప్పాడు. మండలానికి చెందిన ఓ గ్రామ నాయకుడు తనే జిల్లా కన్వీనర్ గా ప్రకటించుకుంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం అవివేకం అన్నారు. ఈ విషయమై అధిష్టానం, ఎమ్మెల్యే దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినట్లు చెప్పారు. చిట్యాల మండలం ఎస్సీ విభాగం అధ్యక్షుడు బోట్ల రవిని సైతం పార్టీ కార్యక్రమాల్లో గుర్తింపు లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఆదిపత్య పోరును కొనసాగిస్తున్న నాయకులను సమన్వయపరిచి, పార్టీ అధిష్టానం తగులు చర్యలు తీసుకోవాలని ఎస్సీ విభాగం జిల్లా నాయకులు కోరుచున్నారు.

# సంబరాల సంక్రాంతి

## -ఇంటి ముంగిళ్లలో డూడూ బసవన్నల కోలహాలం

## వాకిళ్లలో రంగవల్లులు, గొబ్బెమ్మలు



**ఖమ్మంకల్చరల్, జనవరి 13 ప్రభాతవార్త:** తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి శోభ ఉట్టి పడుతుంది. ప్రతి ఇళ్లాల్లో ఇంటిముందు రంగురంగుల ముగ్గులతో వాకిలిని అలంకరించి ఇంటికి కొత్తకళను తీసుకొచ్చారు. ప్రతి ఏటా తమిళనాడులో ఈ పండుడను పొంగల్ అని పిలుస్తారు. పెద్దలను స్మరిస్తూ దానాధర్మాలు చేయడం , ఆరోగ్యసిద్ధికి సూర్యుడిని ఆరాధించడం సంక్రాంతి రోజు క్రమం తప్పకుండా చేసే నులు, నూతన వస్త్రాలు ధరించి పూజలు ,చేయడం పండుగ ఆరాధనలో పాల్గొనడం ప్రజలు విశేషం గా భావిస్తారు. కొత్త పంటలు చేతికొచ్చి రైతులు సంతోషంగా ఈ పండుగను చేసుకుంటారు. కాబట్టి సంక్రాంతి పూర్తి పల్లె పండుగని చెప్తారు. రథల ముగు ్గను ఇంట్లోకి చూపిస్తూ మగువలు వేసే ముగ్గు సంక్రాంతికే హైలెట్‌గా నిలుస్తుంది. గొబ్బెమ్మల మధ్య బంతిపూలు, చిక్కుడు, వంకాయలు, టమాట, దోసకాయ తదితర కూరగాయలు పెట్టి అగరోత్తులతో పూజిస్తారు. గంగిరెద్దుల ఆటలు , హరిదాసు కీర్తనలు, జంగం దేవరల శుభాశీస్సులు పండుగకు నిండుదన్నాన్ని తీసుకొచ్చాయి. సంక్రాంతి రోజు పాలు పొంగించి దానితో మిఠాయి తయారు చేస్తారు. దాదాపు అందరి ఇండ్లలో అరిసెలు,సకినాలు,జంతికలు, సేమ్యా పాయసం మొదలైన వంటకాలు చేసి ఈ పండుగను అస్వాదిస్తారు. ఇది హిందువులకు అత ్యంత పుణ్యప్రదమైన ఉత్తరాయణ పుణ్యకాలం వాతావరణ పరంగా చూస్తే చలికాలం నుంచి వేసవికాలానికి కాలం మార్పు చెందడం ఈ సంక్రాంతి నుంచి మొదలవుతుంది. ఉదయకాలం పెరుగుతూ రాత్రికాలం క్రమంగా తగ్గే కాలం ఇది. సంక్రాంతి ఆచార సంప్రదాయాలు శాస్త్రీయ విజ్ఞానం, పర్యావరణం వినోదం వేడుకలు సర్వప్రాణహితం. వగైరాలన్ని కలగలిసిన అపూర్వ అద్భుత పర్వదినం. కుటుంబాలు, స్నేహితులు సమాజంలో వర్గాల మధ్య అప్యాయతలు, అనుబంధాలు పెంచడానికి ఈ పండుగ ఎంతగానో దోహదం చేస్తుంది. నగరంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నింటే విధంగా వీధులలో ముగ్గులు వేసి గొబ్బెమ్మలు, రేగిపండ్లు, నవధాన్యాలు, పూలు, పసుపు, కుంకుమను అలంకరిస్తారు. ఆనందోత్స వాలతో సంబరాల సంక్రాంతి జరుపుకుంటారు. జీవన రేఖలను తీర్చిదిద్ది అందమైన రంగులను అద్దే సంక్రాంతి పండుగ మానవవాళి మొత్తానికి శుభతరంగా సంక్రమణలను పంచాలని ఆశిద్దాం. సంక్రాంతి మరుసటి రోజు కనుమ పండుగను నిర్వహిస్తారు.




జనవరి రెండో వారంలో వచ్చే సంక్రాంతి పండుగను మంగళవారం జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. ముచ్చటగా మూడురోజులు జరుపుకునే పెద్ద పండుగా అని కూడా పేర్కొంటారు. నగరంలోని ప్రజలు సోమవారం తెల్లవారుజామునే పాత సామాన్లు వేసి భోగి మంటలతో చలిని నుంచి కాపాడుకునే ప్రయత్నం చేశారు. బంధువులు రాకతో పండుగ మరింత రెట్టింపైంది. ముగు ్గలు పిండివంటలు కొత్త బట్టలు, పతాంగుల, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు సంక్రాంతి రామయ్య కూనిరాగాలతో కళకళలాడుతుంది. ఇక పిల్లలకు సెలవులు రావడంతో వారి ఆనందానికి హద్దేలేదు. ఆధునీక క్యాలెండర్ ప్రకారం ఏడాదిలో మొట్టమొదటి పండుగ సంక్రాంతి. ప్రతి ఏటా జనవరి15 న వచ్చే ఈ పండుగను దేశమంతటా వేడుకగా సంబరంగా సార్వజనీనంగా జరుపుకోవడం దాదాపు 3వేల ఏళ్ళ నుంచి వస్తుంది. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన తన ఉత్తర దిశ ప్రయాణాన్ని కొనసాగించడం ఈ సంక్రాంతితోనే ప్రారంభం అవుతుంది. ఈ రోజు నుంచి స్వర్గ ద్వారాలు తెరిచి ఉంటాయని పురాణాలలో పేర్కొన్నారు. సూర్యుడు ధనస్సు రాశి నుండి మకరరాశిలోకి ప్రవేశించే శుభసందర్భమే ఈ మకర సంక్రాంతి అంటారు.



### రేపు కనుమ పండుగ

సంక్రాంతి మూడు రోజులు పండగలో చివరి రోజు కనుమ , ఇది పూర్తిగా రైతుల పంటగ, ఎద్దులను శుభ్రంగా కడిగి, కొమ్ములను రకరకాల రంగులతో అలంకరించి నాగలి కట్టి పొలంకు తీసుకవెళతారు. పశువుల మెడలో కొత్త గంటలు కడతారు. పశువులంటే మన సంపదలో భాగం. గోవులను కడిగి శుభ్రం చేయడమే కాదు వాటిని పూజించటం, పులగం తినిపించటం వంటివి చేస్తారు. నాగలి-కొర్రులకు కూడా పూజలు చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో బలి చల్లే ఆచారం కూడా ఉంది. పంటుల బాగా పండాలనే ఆలోచనలో ఈ పనిచేస్తారు. దీన్నే పొలిచల్లడమంటారు. దానధర్మాలకు పల్లె పెట్టింది పేరు. ఇంటి ముందుకు వచ్చిన వారికి లేదనకుండా ఎంతో కొంత దానం చేసి పంపే ఆనవాయితీ సల్లెల్లో ఇప్పటికీ ఉంది. ఈ సందర్భంగా ఎడ్లపోటీలు, కోడిపందాలు, పొట్టేళ్ళ పోటీలు నిర్వహిస్తారు

# వైభవంగా శ్రీనివాస తిరు కళ్యాణ మహోత్సవం

## పులకించిన భక్తజనం

## భక్తులకు అన్నప్రసాద వితరణ

**ఖమ్మం కల్చరల్ జనవరి 13 ప్రభాతవార్త:** ఖమ్మం శ్రీసాయి గణేష్ నగర్ పరిధిలో వెలసిన స్వయంభు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం నాడు ఎంతో విశేషంగా గోదా రంగనాథ శ్రీదేవి భూదేవి సహిత శ్రీనివాస తిరు కళ్యాణ మహోత్స వం ఎంతో రంగ రంగ వైభవంగా జరిగింది ఎంతో విశేషంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు నయననందకరంగా, కనులకు విందుగా సాగిన శ్రీనివాసుడి కళ్యాణాన్ని ఆనందకరంగా భక్తులు వీక్షించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు అదేవిధంగా దాదాపు500 మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది ధర్మకర్తలు తోట సంజీవరెడ్డి, దంపతులు తోట పెద్ద వెంక రెడ్డి దంపతులు స్వామివార్లకు అమ్మవార్లకు పట్టు వస్త్రాలుముత్యాలు,తలంబ్రాలు మధుపర్కాలు అందించారు .భక్త బృందం కూడా కల్యాణోత్స వంలో అత్యద్భుతంగా పాల్గొన్నారు జై శ్రీమన్నారాయణ జై జై శ్రీమన్నారాయణ అంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు తోట సంజీవరెడ్డి రామేశ్వరమ్మ, తోట పెద్ద వెంకటరెడ్డి రుద్రమ్మ, వారి కుమారులు రాజశేఖర్ రెడ్డి అనిత, ,జనార్దన్ రెడ్డి, స్వరూప, వారి కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు ఉత్పల కిరణ్ కుమార్ ఆచార్యులు, సుదర్శన్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు తోట పెద్ద వెంకటరెడ్డి, సంజీవరెడ్డి లు మాట్లాడుతూ గత నెల రోజులపాటుగా నిర్విఘ్ను నంగా సాగిన తిరుప్పావై, గోదాదేవి మహోత్స వాలను ఎంతో వైభవంగా నిర్వహించామన్నారు, ఈ ఏడాది నిర్వహించిన కళ్యాణ ఉత్స వాల్లో అధిక సంఖ్యలో పాల్గొ నీ భక్తులు తరించారన్నారు.



# రాహుల్ నోట భద్రాద్రి ప్రశస్తి

## కవిత రూపంలో జిల్లా ఖ్యాతి వర్ణన

## ఏరు ఉత్సవాల్లో ఆకట్టుకున్న ఐఏఎస్ కవితా సంకలనం



**భద్రాచలం ప్రభాతవార్త:** సకల యువస్థలపై విజ్ఞానం కలిగిన విజ్ఞానవంతులే ఐఏఎస్ లు అవుతారన్నది అక్షర సత్యం. ఈ ఐఏఎస్ ఉన్నత ఆఫీసరే కాదు... స్వయంగా కవిగా కూడా అనేక కవితలకు ప్రాణం పోశారు.. తెలుగులో ఎంచక్కా కవితలు సంధిస్తూ వీక్షితులను ఆకట్టుకుంటున్నారు. ఆయనే భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఓవైపు గిరిజన ప్రగతికి పెద్దపీట వేస్తూ, మరోవైపు సంస్క ృతి సాంప్రదాయాలను కాపాడుతూ తనదైన శైలిలో ప్రత్యేక మార్క్ చూపిస్తున్నారు ఈ ఐఏఎస్ అధికారి. గిరి బిడ్డల తెలుగు ప్రజ్ఞకు పదును పెడుతుండటంతో పాటు, గిరిజన ఆచార సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజన మ్యూజియమును అంద చందంగా తీర్చిదిద్దటంలో కీలక భూమిక పోషించారు. అంతేకాదు ఇటీవల భద్రాచలంలో జరిగిన ముక్కోటి ఏరు ఉత్స వాల సమయంలో ఖిభద్రాద్రి ప్రశస్తిఖి కవిత రూపంలో వివరించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది. ఈ కవితలో జిల్లాకు సంబంధించిన అనేక ముఖ్యమైన చారిత్రక ప్రదేశాల గురించి గొప్పగా పేర్కొనడం జరిగింది. జిల్లాకు వాటితో ఉన్న ఆనుబంధం గురించి అద్భుత వర్ణన చేయడం జరిగింది. తన తల్లిదండ్రులు స్వయంగా టీచర్లు కావటం, తన సహచరి కూడా బోధనావృత్తిలో ఉండటం, స్వయంగా పిఓ రాహుల్ కు కూడా తెలుగుపై ప్రత్యేక పట్టు ఉండటం గమనార్హం. భద్రాచలం ఐటిడిఏ పిఓ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్... అన్ని రంగాల్లో తనదైన శైలిలో ముద్ర వేస్తూ... గిరి ప్రగతికి పాటుపడుతున్నారు... ఇటీవల ఐటీడీఏ పీవో రచించిన ..భద్రాద్రి ప్రశస్తి..కవి త నల్ల బంగారం సిరులు పురుడు పోసిన గడ్డలో (సింగరేణి బొగ్గు గనులు) మాగాణపు మాణిక్యాల నిధుల కొనలో (సారవంతమైన పొలాలు) అడవి తల్లి హరిణి కూనల బుడిబుడి అడుగులలో (జింక పిల్లలు) కిన్నెరసాని ఏటి దీపుల ఆహ్లాద పడవ ప్రయాణాలలో కనకగిరుల ప్రకృతి రమణీయతలు కాంచు కాలినడకల మార్గాలలో పర్ణశాల యందు పరిడవిల్లు తున్న పారవశ్యపు పవిత్ర కుటీరలలో అరుదైన అటవీ ఉత్పత్తులు అడుగడుగునా అందేటి అంగళ్ళతో (ఇప్ప, కరక్కాయ, అడవి తేనె) భారజాల లోహ కాగితపు పరిశ్రమల వెలుగు జిలుగులతో (జెన్కో, ఐ టి సి, నవభారత్) మట్టి గోడల వెదురు గుంజల తాటాకు తడికల నివాసాలతో అత్యంత వినయం ఆభరణంగా, అసమాన ధైర్యమే ఆయుదంగా గల మా ఆదివాసీల అడ్డయైభద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదారి ఏటి ఒడ్డున తేప్పోత్సవ ఏరు పండుగకు స్వాగతం, ఓ సీతారామ, నీ దశదిన దశావతార సాక్షాత్కారాలు, మా భక్తకోటికి వరమాలికలై నీ చెంత పుణ్య స్నానాలే, నానా పాపాలకు విముక్తి మార్గములై నీ సన్నిధిలో నిలవడమే, మా జన్మజన్మల పుణ్యఫలములై నీ యెడల విశ్వాసమే, కష్టాల కడలిలో మాకు దారి చూపే దిక్సూచియై విధుల వెంట నీ వేగిరమైన నడక, మా ఇంటి ముంగిట మాకో ధన్యమైన వేడుక త్రయంబక తనూజ ప్రవాహపు పదనిసలే, సహస్రనామ స్తోత్రములుగా నీ హంస వాహన విహరింపే, మాకు ముల్లోక ప్రదర్శన భాగ్యంగా నీ ఉత్తర ద్వార దర్శన మహాభాగ్యమే, మాకు దేవదేవతల ఆశీర్వచనంగా ఓ దశరథ పుత్ర కోశలేంద్ర జానకి వల్లభ, పురుషోత్తమ, రఘునందన, రాఘవ, రామచంద్ర ప్రభూ, నీ అంగరంగ వైభవమైన ముక్కోటి అధ్యయనోత్స వ శుభ ఘడియల వేళ, ఈ ఆబాల గోపాలాన్ని అనుగ్రహించవయ్యా !!!

బి. రాహుల్ ఐఏఎస్
ప్రాజెక్ట్ అధికారి
ఐటీడీఏ భద్రాచలం



# ముగిసిన మండల స్థాయి క్రికెట్ పోటీలు.

**శాయంపేట, జనవరి 13, ప్రభాతవార్త:**

శాయంపేట గ్రామ రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ స్థాయి క్రికెట్ పోటీలు ప్రశాంతంగా ముగిశాయి. రైసింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీలు ఫైనల్



మ్యాచ్ లో శాయంపేట,పత్తిపాక గ్రామాల టీంలు తలపడగా ప్రధమ బహుమతి శాయంపేట 8 వేల 16 రూపాయలు పత్తిపాక ద్వితీయ బహుమతి 6 వేల16 రూపాయలను శాయంపేట గ్రామ మాజీ ఎంపీటీసీ దైనంపల్లి జమున సుమన్, మైలారం గ్రామ మాజీ ఎంపీటీసీ గడిపే విజయ విజయ్ కుమార్ లు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు సహజం అని క్రీడా స్ఫూర్తితో స్నేహపూరిత వాతావరణంలో క్రీడలు ఆడిన క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైజింగ్ స్టార్ యూత్ నాయకులు నాగుల కళ్యాణ్, మురహరి సూర్య, బాసని అఖిల్, బాల్నే నాగరాజు, కుతాటి రినాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిమందు పిచికారి చేసి వరినారు ను నాశనం

**వేలేరు జనవరి 13 ప్రభాతవార్త.**

వేలేరు మండలంలోని సోడశపల్లి గ్రామానికి చెందిన మెరుగు సంజీవరెడ్డి తన వ్యవసాయ పొలంలో వరినాటుకోసం ధాన్యంను అలుకగా వరినారు ఏపుగా వచ్చి నాటు వేసే సమయానికి పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఓ కానిస్టేబుల్ గడ్డిమందు పిచికారి చేసి వరినారు ను నాశనం చేసాడని రైతు ఆవేదన చెందుతున్నాడు. గతంలో ఓ కానిస్టేబుల్ కు తన వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 106 లో గల ఎకరం భూమి అమ్మగా అతడు నాకు పూర్తిగా డబ్బులు చెల్లించకుండానే ఎకరం ఇరువై గుంటల భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నదే కాకుండా 107 సర్వే నెంబర్ గల నా భూమిని వచ్చి నేను లేని టైం చూసి వరి నారు పై గడ్డి మందు చల్లి నా వరి నారు అంత నాశనం చేసారు.పోలీస్ శాఖ అధికారుల నాగుప్పిట్లో ఉన్నారనే భరోసాతో నాపై అక్రమకేసులు పెడుతూ కరెంట్ స్టాటర్, వైరు, పైపులను పలుమార్లు ధ్వంసం చేశాడని పోలీస్ స్టేషన్లో కేసు లు పెట్టినా పట్టించుకోవడంలేదని రైతు మెరుగు సంజీవరెడ్డి ఆవేధన వ్యక్తం చేసాడు. తహశీల్దార్ కార్యాల యంలో అమ్మిన భూమిని కాకుండా వేరే భూమిని పట్టా చేశారని తహశీల్దారుకు, ఆర్డిఒకు ఫిర్యాదుచేసినా పట్టించుకోక పోడంతో కోర్టును ఆశ్రయించానని ఇప్పుడు కోర్టులో కేసునడుస్తోందని తెలిపినా నిజనిజాలు తెలుసు కోకుండానే నాపైనాకుటుంబ సభ్యులపై పోలీస్ స్టేషన్లో కేసులు పెడుతున్నారని వాపోయాడు. ఇప్పకైనా తగు న్యాయం చేయాలనీ భాధితుడు వేడుకున్నాడు...



# ఫిబ్రవరి 7 లక్షల 1000 గొంతులో సభను విజయవంతం చేయాలి

**వేలేరు జనవరి 13 ప్రభాతవార్త.**

ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్ మాదిగ వేలేరు ఎన్ని వర్గీకరణ అమలను రాష్ట్రంలోనే చేసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిస్తే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదట అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తానని చెప్పి వివిధ ఉద్యోగాలను సంబంధించిన నోటిఫికేషన్లు జారీ చేస్తూ భర్తీ చేయడం వలన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఎం.ఎస్.పి హనంకొండ జిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్ మాదిగ అన్నారు సోమవారం వేలూరు మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎంఎస్పి మండల అధ్యక్షుడు కనుక రాజయ్య అధ్యక్షా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాసు హాజరై మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో అమలు చేస్తానని చెప్పి మాదిగలను మోసం చేసిన సందర్భంగా హైదరాబాద్లో ఫిబ్రవరి 7న 1000 గొంతుకలు ఒక లక్ష డబ్బులు తో చేసే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నారు ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు కనుక రాజయ్య అధికార ప్రతినిధి రామంచ యేసు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు హనంకొండ కుమార్ నాయకులు జోగు మల్లయ్య అక్కల శంకర్ కనుక కరుణాకర్ మూత కనకయ్య కనకం సాంబరాజు తదితరులు పాల్గొన్నారు



# సీఎం రేవంత్ చిత్రపటానికి బూసిరెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి సోమవారం అంతర్జాతీయ గాంధీపథకం అధ్యక్షుడు డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బూసిరెడ్డి మాట్లాడుతూ ... మాట తప్పని మడిమ తిప్పని నాయకుడుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఇచ్చిన అన్ని వాగ్దానాలు అమలు చేసి తీరుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే రైతుల కోసం రైతు భరోసా కార్యక్రమాన్ని రైతులకు ఇష్టమైన సంక్రాంతి పండుగ తర్వాత జనవరి 26 నుంచి అమలు చేయనున్నారని పేర్కొన్నారు.రైతులకు ఇష్టమైన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రైతు భరోసా ప్రకటించిన ముఖ్యమంత్రికు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాంధీపథం నాయకులు చింతలచెర్వు గెర్షోము, గంజి సంపత్, గొర్రెముచ్చు వెంకటరమణ, గుండే రామారావు, భద్రాచలం రివర్సైడ్ రోటరీ క్లబ్ నాయకులు డా.మడిపెద్ది రమేష్, ధన కొండ రాఘవయ్యలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ గోదా తిరుకళ్యాణ మహోత్సవం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా సోమవారం చివరి రోజు కావడంతో శ్రీకృష్ణ గోదా తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా సాగింది. ఈ



కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా వీక్షించి తరించారు. కళ్యాణంలో పీటలపై తాళ్ళూరి సత్యనారాయణ, ఝాన్సీ రాణి దంపతులు, పిలక నారేందర్‌రెడ్డి, శ్యామల దంపతులు కూర్చొని కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శిరపు వీరరాఘవరెడ్డి, గుడ్ల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరపు అప్పలరెడ్డి, వంపన శివ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీగోదారంగనాథ కళ్యాణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

పర్ణశాల దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా చివరి రోజు శ్రీ గోదా రంగనాథ కళ్యాణం సోమవారం నేత్రపర్వంగా సాగింది. ముందుగా విశ్వక్సేన పూజ,పుణ్యాహవాచనం, యూత్రధారణ, కంకణ ధారణ,యజ్ఞోపవీత ధారణ, శ్రీ గోదా రంగనాథ ప్రవరులు, మహా సంకల్పం,మంగళాష్టకాలు, మధుపర్కాలు, జిలకర బెల్లం, మాంగల్య పూజ, మాంగల్య ధారణ, మహా ఆశీర్వచనం, మంగళ హారతి తదితర పూజా క్రతువును నిర్వహించారు. కళ్యాణ పీఠలపై మూడు జంటలు కూర్చొన్నారు. అలాగే విశేష ప్రసాదంగా కదంబ ప్రసాదమును స్వామివారికి నివేదన చేసి భక్తులందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. సోమవారం సెలవు దినం కారణంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించారు. కాగా నేడు శ్రీస్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామి వారికి మాస కళ్యాణోత్సవం నిర్వహించబడునని, సంక్రాంతి సందర్భముగా సాయంత్రం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలియజేశారు.

# 17వ యూసుఫ్ ట్రోఫీలు ఆవిష్కరణ

**బూర్గంపహాడ్ ,జనవరి 13,ప్రభాతవార్త:**




బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 17 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీలను ట్రోఫీ స్పాన్సర్ దేగల రాజు యాదవ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మిత్రుని జ్ఞాపకార్థంగా 17 సంవత్సరాలు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అతిశయోక్తి కాదన్నారు ఒక సామాన్య వ్యక్తి పేరు మీద 17 సంవత్సరాలు ఒక ప్రైవేటు టోర్నమెంట్ నిర్వహించడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇది మొదటి టోర్నమెంట్ అని చెప్పుకోవచ్చు అన్నారు. రాబోవు భవిష్యత్తులో కూడా ఈ టోర్నమెంట్ నిర్వహించాలన్నారు. ప్రతి సంవత్సరం ట్రోఫీలు నేనే ఇస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సలహాదారులు ఎండీ. సోహెల్ పాషా, గోనెల సర్వేశ్వరరావు, బొల్లు రవి కుమార్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు భజన ప్రసాద్, అబ్దుల్ సలీం, సారధి, కిషోర్, సత్తిపండు యువత క్రికెట్ క్రీడాకారులు క్రికెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**భద్రాచలం. క్రైం ప్రభాతవార్త..**

భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద గుర్తు తెలియని



మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఏరియా ఆసుపత్రికు వెళ్లే దారిలో స్థానిక అపోలో మెడికల్ షాప్ వద్ద విగతజీవిగా ఒక వ్యక్తి పడి ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇక్కడ వికటజీవిగా పడి ఉన్న వ్యక్తిని పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించుకొని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి మార్చురిలో భద్రపరిచారు. ఈ మేరకు పట్టణ ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో మృతుడు గత రెండు,మూడు నెలలుగా ఏరియా ఆసుపత్రి వద్ద, సమీప ప్రాంతాల్లో భిక్షాటన చేసి జీవనం గడిపిస్తున్నాడని, అతను టీబీ వ్యాధితో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే మందులు తీసుకుంటూ వాడుతుంటాడని వెల్లడయింది. దీంతో ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించగా మృతుడు పేరు టి. శంకర్ (55) గా గుర్తించడం జరిగిందన్నారు. అతని చిరునామా వివరాలు రికార్డుల్లో పొందుపరచడానికి మృతుడు నిరాకరించేవాడని తెలియజేశారు. కావున కుటుంబ సభ్యులు మృతదేహం కొరకు స్థానిక పోలీస్ స్టేషను సంప్రదించాలని ఎస్ ఐ రామకృష్ణ కోరారు

# గణనీయంగా పెరిగిన వైకుంఠ ఏకాదశి టికెట్ల ఆదాయం

## కార్యనిర్వహణాధికారి రమాదేవి.

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:**



భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహించిన అధ్యయనోత్సవాల్లో అతి ముఖ్యమైన ఏకాదశి ఉత్తర ద్వార దర్శనన సెక్టార్ టిక్కెట్ల విక్రయములు ఆదాయం గణనీయంగా పెరిగినట్లు కార్య నిర్వాహన అధికారి ఎల్ రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వివిధ సెక్టార్లలో రూ: 2000 నుండి 250వరకు రేట్లు నిర్ణయిస్తూ 1496 టిక్కెట్ల కేటాయించగా అందులో అత్యధిక రేట్లు ఉన్నటువంటి టిక్కెట్లు అన్నియు విక్రయించబడినవి మొత్తముగా 1199 టిక్కెట్లు విక్రయించగా అందులో అతి తక్కువ రేటు కలిగిన రూ 500, 250 రూపాయల కు సంబంధించిన టిక్కెట్లు 297 టిక్కెట్లు మిగిలినవి. 2023 24 సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సెక్టార్ టిక్కెట్ల ద్వారా రూ: 28 లక్షల 79 వేల 750 ఆదాయం రాగా 2024 25 సంవత్సరము గాను ఆదాయం ఘనంగా పెరిగి రూ 34 లక్షల 77,750 ఆదాయం వచ్చినట్లు ఆలయాధికారులు తెలియజేశారు అదేవిధంగా భక్తులకు స్వాములవారి దర్శనము విషములో గాని తీర్థప్రసాదాలు విషయంలో గానీ ఎటువంటి ఇబ్బందులు కలపకుండా సకల ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు ఇంతటి గణనీయమైన మహోత్తర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించుటకు సహకరించిన ఆలయ సిబ్బంది అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు




## మచ్చర్ల గుట్టపై మొదలలైన మల్లన్న జాతర

### నేడు స్వామివారి కళ్యాణోత్సవ వేడుక

*గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త*

సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని మచ్చర్ల శివారు అడవుల్లోని మల్లిఖార్జునస్వామి గుట్టపై మూడురోజుల పాటు నిర్వహించనున్న జాతరను సోమవారం ప్రారంభించారు. జాతరలో భాగంగా మచ్చర్ల గ్రామానికి చెందిన యాదవ కుటుంబాల వారు పూజా సామాగ్రితో నింపిన గంపలను అందంగా అలంకరించి గ్రామంలో ఊరేగించిన అనంతరం శోభాయాత్రతో గుట్టకు తరలించారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం నుండి గుట్టపై ఉన్న మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో పురోహితులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా పుణ్యాహవచనం చేసి రుద్రాభిషేకం నిర్వహించారు. ఇతర జాతర సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వాహకులు కొనసాగించారు. ఈనెల 15 వరకు ఈ జాతర సంబురాలు కనసాగనున్నాయి. రెండవరోజు మంగళవారం గుట్టపై ఆలయ ప్రాంగణంలో మల్లిఖార్జునస్వామి, మదేలమ్మ, కేతమ్మల కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఆ తర్వాత మల్లన్న పట్నం తొక్కి భక్తులు దీక్ష విరమించనున్నారు. అదే సాయంత్రం బోనాల వేడుక నిర్వహించి గుట్ట దిగి కింద ఉన్న ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకుంటారు. అక్కడ ఆ రాత్రి ప్రత్యేక పూజలు, ఎల్లమ్మతల్లి ఒగ్గు కథతో భక్తులకు వీనులవిందు చేస్తారని నిర్వాహకులు తెలిపారు.





## కొల్లాపురంలో ముగిసిన క్రీడోత్సవాలు

*గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త*

మండలంలోని కొల్లాపురం గ్రామంలో అక్కడి విజేత యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్ క్రీడోత్సవాలు ముగిసాయి. వివిధ గ్రామాల నుండి పలు టీములు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొనగా విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు క్రీడోత్సవాల ముగింపు సభలో బహుమతులు అందజేసారు. కబడ్డీలో గుంజేడు టీం ప్రథమ, గోరిమిల్ల టీం ద్వితీయ, అశోక్‌నగర్ టీం తృతీయ, మట్టెవాడ టీం నాల్గవ స్థానంలో నిలివాయని అదేవిధంగా వాలీబాల్‌లో మొదటి బహుమతి కొత్తగూడ, ద్వితీయ బహుమతి బయ్యారం, తృతీయ బహుమతి దొరవారివేంపల్లి, నాల్గవ బహుమతి గోవిందాపురం జట్లు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. షటిల్ ప్రథమ మరిపెడబంగ్లా, ద్వితీయ వరంగల్ ఏకశిల, మూడవ, నాల్గవ బహుమతులు నర్సంపేట టీములు గెలుచుకున్నాయని తెలిపారు. విజేతలకు ముందుగా ప్రకటించిన విధంగా షీల్డులతో పాటు నగదు ప్రోత్సాహకాలు అందజేయడం జరిగిందని యూత్‌క్లబ్ పక్షాన బోయినపల్లి సతీష్‌రావు తెలిపారు.



## కళ్యాణ వేడుకలో హుసేన్‌నాయక్ దంపతుల సందడి

*గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త*

మండలంలోని మదనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన గోదా కళ్యాణోత్సవ వేడుకల్లో జాతీయ ఎస్టీకమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ దంపతులు సందడి చేసారు. ఆలయ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్రకమిటీ సభ్యుడు లింగాల సుధీర్‌రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు హుసేన్‌నాయక్ ఈ వేడుకలకు సతీసమేతంగా హాజరయ్యారు. భక్తులతో పాటు కళ్యాణోత్సవాన్ని తిలకించిన వీరు తోమాలసేవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదంగా అందజేసిన పూలదండలను భక్తుల హర్షధ్వానాల మధ్య పరస్పరం మెడలో అలంకరించుకున్నారు. ఆయనతో పాటు పలువురు బిజెపి నాయకులు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఇదిలా ఉండగా అదేరోజు సాయంత్రం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కూడా వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిసింది.



## కమనీయం...గోదాదేవి కళ్యాణం

*గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త*

మకర సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం భోగి పండుగ సందర్భంగా గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణమహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ధనుర్మాసారంభం నుండి గోదాదేవి నోట కీర్తించిన తిరుప్పావై పాశురాలను 30 రోజుల పాటు వైష్ణవాలయాల్లో పఠించి చివరిరోజున అమ్మవారికి కళ్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగానే సోమవారం లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఈ వేడుక ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని తనివితీరా వీక్షించారు. ఆలయ అర్చకులు వేణుగోపాలాచార్యులు ఈ కళ్యాణోత్సవాన్ని నిర్వహించగా సేవాసమితి సభ్యులు తమ సహాయ సహకారాలు అందజేసారు. కళ్యాణోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు మూడు రకాల ప్రసాద వితరణ చేపట్టారు.



## విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి మృతి

*గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త*

గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి, గ్రామపంచాయతీ తాజామాజీ కోఆప్షన్ సభ్యుడు తాటి ఎల్లయ్య (70) సోమవారం తెల్లవారుజామున హఠాన్మరణం చెందారు. రెండు రోజులుగా స్వల్ప అస్వస్థతకు గురైన ఎల్లయ్యను కుటుంబ సభ్యులు ఈనెల 12న నర్సంపేటలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షలు చేయించుకొని వచ్చిన ఎల్లయ్య సోమవారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు లోను కాగా వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు స్థానికులు పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. బంధుమిత్రుల కన్నీటి వీడ్కోలు మధ్య అదేరోజు సాయంత్రం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

## మృతుడి కుటుంబానికి మిత్రుల సాయం

*గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన కొట్టం జంపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఆయన చిన్ననాటి స్నేహితులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. గూడూరు ఉన్నతపాఠశాలలో 2004-05 విద్యాసంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు పలువురు జంపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ. 20వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు అందరు పాల్గొన్నారు.



## ప్రజల జీవితాలలో సంక్రాంతి వెలుగులు నింపాలి

**-- ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి మండల ప్రజల జీవితాలలో ఈ సంక్రాంతి వెలుగులు నింపాలని, అనుకున్న లక్ష్యాలు దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మకర రాశిలో సూర్యుడు ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తర యానం పుణ్యకాలం అని ప్రజల జీవితాలలో ఈ సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి, సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంస్కృతి, సాంప్రదాయాలు పరమలించే ఈ సంక్రాంతి ముగ్గులు గొబ్బెమ్మలతో ప్రతి ఇంట పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకోవాలని సూచించారు. పండుగ పూట పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# శివమెత్తిన మల్లన్న క్షేత్రం పోటెత్తిన భక్తజనం

## జోరందుకున్న ఐలోని జాతర
## పసుపుమయమైన ఆలయ ప్రాంగణం
## స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు
## ఘనంగా భోగి ఉత్సవాలు
## నేడు మకర సంక్రాంతితో వేలాదిగా తరలిరానున్న భక్తులు

ఐనవోలు,ప్రభాతవార్త

వందల ఏళ్ల చరిత్ర కలిగి జానపదల జాతరగా పేరుగాంచిన ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి జాతర జోరం దుకుంది. భోగి పర్వదినాన్ని పుర స్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తజనం తో కిక్కిరిసింది. ఐలోని మల్లన్న దం డాలో మామ్మేలు మా స్వామి స ల్లంగా చూడు కోరిన కోర్కెలు తీర్తే కోడలు కడతాం గండాలు తీరితే గండ దీపం పెడతాం పంటలు ప డితే పట్నాలు వేస్తాం పిల్లజెల్లా సల్లంగుంటే సేవలు తీస్తామంటూ భక్తకోటి ప్రణమిల్లుతున్నది. ఆలయ పరిసరాలలో శివనామస్మరణతో శివసత్తుల పూనకం భక్తి పారవశ్యం తో భక్తి భావాన్ని



చాటారు. స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. ఆలయ పరిసరా ల్లో ఒగ్గు పూజారులు పెద్ద పట్నం వేసి మల్లన్న కళ్యాణం జరిపి మల్ల న్న కథ చెప్పారు. స్వామి వారి రథా న్ని ఆలయం చుట్టూ లాగుటకు భ క్తులు పోటీపడ్డారు. శివసత్తుల పూ నకాలు.. డోలువాయిద్యాలు.. డమరుక నాదాలతో ఆలయ ప్రాంగణ మంతా మార్మోగింది. శివసత్తుల వి న్యాసాలు నృత్యాలు అలరించా యి. మొక్కులు చెల్లించుకొనుటకు భక్తులు, ఒగ్గు పూజల డమరుకల హోరు, టెంకాయ బంధనాలు, బోనా లు చేసి ఎల్లమ్మ తల్లికి, మల్లికార్జున స్వామి వారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారుఒగ్గు పూజారులు ప ట్నాలు వేసి మల్లన్న స్తుతించారు. బోనాలపై దీపాలు వెలిగించి భక్తి పరవశంతో శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఆలయ ప్రాంగణం తో పాటు పరిస రాల్లో వ్యవసాయ భూముల్లో భక్తు లు విడిది చేశారు. భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు కల్పించారు. భక్తు లకు ఇబ్బందులు తలెత్తకుండా ఆ లయ అధికారులు ఏర్పాట్లు చేశా రు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు...

స్వామివారిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎ మ్మెల్యే గండ్ర సత్యనారాయణ, మ ల్కాజిగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి, వ రంగల్ మేయర్ గుండు సుధారాణి, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, కాం గ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎ ర్రబెల్లి స్వర్ణ దంపతులు దర్శించు కోగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వ ర్ రావు, అర్చకులు ఆలయ సంప్ర దాయం ప్రకారం స్వాగతం పలికి పూజలు చేయించారు. స్వామివారి ని దర్శించుకున్నాక శేష వస్త్రాల తో సత్కరించి తీర్థప్రసాదాలు అంద జేశారు. ఉత్స వ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు..

మల్లికార్జున స్వామి ఆలయంలో భోగి ఉత్స వ పూజలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అర్చకులు పాతర్లపాటి రవీందర్, శ్రీ నివాస్, మధుకర్ శర్మ, నరేష్ శర్మ ఆ ధ్వర్యంలో విగ్నేశ్వర పూజ, పుణ్య హవాచనం, మహన్యాస పూర్వక, ఏకాదశ రుద్రాభిషేకం, మహా నివే దన నీరాజన మంత్ర పుష్పం నిర్వ హించారు, స్వామివారికి దేవర్లకు పట్టు వస్త్రాలు ధరింపజేసి ఆభర ణాలతో అలంకరించారు. కాగా నేడు మకర సంక్రాంతి పర్వదినం సంద ర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ లు నిర్వహించనున్నారు. రాత్రి స్వా మివారి రథోత్స వం జరుగుతుందని ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రా వు, ఉత్స వ కమిటీ సభ్యులు తెలి పారు. అంతేకాకుండా ప్రభ బండ్ల ప్రదక్షణ ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పర్వదినంతో వేలా దిగా భక్తులు తరలిరానున్నారు.

# తాడ్వాయి రోడ్డుకు ఇప్పట్లో మోక్షం కలిగేనా?

## ఇసుక లారీలతో పాడైనరోడ్డు
## డొజర్ తొ చదును చేయించిన కాంట్రాక్టర్
## మండల ప్రజల్లో కలిగిన ఆశలు

తాడ్వాయిప్రభాతవార్త(13జనవరి)



మండలకేంద్రమైన తాడ్వాయి లోని బీటీ రోడ్డుకు ఇప్పట్లో మోక్షంకలిగేనా? అనేసందేహలు ప్రజల్లో వ్యక్తంఅవుతున్నాయి. రూ7.50 కోట్లతోబీటిరోడ్ పనులను కాంట్రాక్టర్ చేపట్టాడు. కొద్దో గొప్పో పనులు ఏడాదికాలం పాటుఆలస్యం అయ్యాయి. ఇసుకలారీలు ఓవర్ లోడుతొ వెల్లడం మూలంగా తాడ్వాయి లోని బస్టాండ్, వద్దపర్లాంగు హరితాహోటల్ వద్ద మరోక పర్లాంగు, ఆశ్రమస్కూల్ ఎదురుగా నుంచి మసీదుదాకా రోడ్డంతా బండ్లగాడి వలెనె పాడైపోయింది. ప్రయణికులు ఇబ్బందులు పడేది ప్రమాదాలు అయ్యేది. భైకులు అదుపుతప్పి కిందపడేది. ఈక్రమంలో రోడ్డును బాగు చేద్దామని, కాంట్రాక్టర్ నిశ్చయించాడు. డోజర్ తొ గాడీలుపడినరోడ్డును చదునుచేయించాడు. నాలుగు, అయిదురోజుల్లో బీటీరోడ్డును మరమ్మత్తు పనులు చేయిపిస్తానని అన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఎట్టకేలకు తాడ్వాయి రోడ్డు బాగు కానుందా? అనిప్రయాణికులు గ్రామస్తులు సంతోషంవ్యక్తం చేస్తున్నారు.

# అపజయాలే విజయాలకు మూలం

## ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

కేసముద్రం, జనవరి 13, ప్రభాతవార్త

అపజయాలే విజయాలకు మూలమని, విద్యార్థులు గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. కేసముద్రంలో మూడు రోజులుగా వేం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేం చెన్నకృష్ణారెడ్డి, వేం పురుషోత్తంరెడ్డిల స్మారక మాడ్రన్ కబడ్డీ క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం రాత్రి నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడోత్సవాల విజేతలకు మరో అతిథి జిల్లా ఎస్పీ రాంనాథ్‌కేకన్‌తో కలిసి ఆయన బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విషయాన్ని పాజిటివ్ దృక్పథంతో చూడాలని, క్రీడల వల్ల సమానత్వం, మానసిక ధృఢత్వం పెరుగుతాయన్నారు. తమ ప్రస్థానంలో పలు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొని ఎన్నో విజయాలను సాధించిన క్రీడాకారుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సముచిత స్థానం కల్పిస్తున్నదని, క్రీడల పరంగా విజయాలు సాధించడమే లక్ష్యంగా గచ్చిబౌలిలో ప్రభుత్వం క్రీడా యూనివర్సిటిని ఏర్పాటు చేసిందన్నారు. కాగా రాష్ట్రస్థాయి మాడ్రన్ కబడ్డీ పోటీల్లో 24 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొనగా అందులో అండర్-17 విభాగంలో సూర్యాపేటజిల్లా మొదటిస్థానం, నల్గొండ జిల్లా ద్వితీయస్థానం జగిత్యాల మూడో స్థానం, జనగాం నాల్గవ స్థానం సాధించాయని నిర్వాహకులు తెలిపారు. బాలుర విభాగంలో హైదరాబాద్ మొదటి స్థానం, నల్గొండ రెండవస్థానం, మహబూబాబాద్ మూడవ స్థానం, మెదక్ నాల్గవ స్థానం దక్కించుకున్నాయన్నారు. సీనియర్ మహిళల విభాగంలో హైదరాబాద్ దోమలగూడ జిసిపిఈ ప్రథమ, జనగాం రెండవ, మహబూబాబాద్ మూడవ స్థానం, పురుషుల విభాగంలో నల్గొండ మొదటి స్థానం, జిసిపిఈ రెండవస్థానం, మహబూబాబాద్ మూడవ స్థానం, నిజామాబాద్ నాల్గవ స్థానం సాధించాయని తెలిపారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిఎస్పి తిరుపతిరావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, దస్రునాయక్, మార్కెట్ వైస్‌చైర్మన్ పెద్దబోయిన ఐలయ్యలతో పాటు రావుల మురళి, బండారు వెంకన్న, దయాకర్, మార్కెట్ డైరెక్టర్లు ఓలం రమేష్, చిదురాల వసంతరావు, అయూబ్‌ఖాన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా భోగి పండుగ వేడుకలు

## - ఉత్సాహంగా పతంగులు ఎగురవేయడంలో యువత

జనగామ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త :

జనగామ జిల్లా వ్యాప్తంగా భోగిపండుగ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్నిమండలాలు, గ్రామాల్లో యువత చిన్నాపెద్దా అందరూ వేకువజామున భోగి మంటలు వేసి సాయంత్రం బోగిపండ్లు పోయించుకోవడంతో పిల్లలు, మహిళలు, యువతులు ఇంటిముందు కల్లాపిచల్లి రకరకాల ముగ్గులు వేసి వాటిల్లోరంగులను అద్దడం, పిండివంటలు చేస్తూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా భోగి పండుగ ప్రత్యేకంగా సోమవారంతోపాటు అర్ధనక్షత్రం, పౌర్ణమి, భోగిపండుగ అన్నికూడా కలిసి రావడంతో శివ ముక్కోటిగానే కాకుండా అత్యంత శుభకరమైన నక్షత్రంతో కూడుకుని ఉన్న రోజున శివుడికి ప్రత్యేకంగా పూజలు అభిషేకాలతో వేడుకలను నిర్వహించారు. జనగామ పట్టణంలోని శ్రీరామలింగేశ్వర ఆలయంలో రామలింగేశ్వరస్వామికి ప్రత్యేకంగా భక్తులు ఉదయం నుంచే అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర ఆలయం, బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వరాలయంతోపాటు ఇతర దేవాలయాల్లో భోగి సందర్భంగా వచ్చిన సోమవారం ప్రత్యేక రోజుగా, శుభదినంగా పాటిస్తూ శివుడికి అభిషేకాలు, అర్చనలతో మొక్కులు తీర్చుకున్నారు.

**– భోగి పండుగ విశిష్టత..:**



సంక్రాంతి పండుగ అంటే సంబరాల పండుగ. మన తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి. మూడురోజులు ఎంతో కోలాహలంగా జరిగే ఈపండుగలో మొదటి రోజున వచ్చేది "భోగి" పండుగ. భోగి అంటే "తొలినాడు" అనే అర్థంఉంది. భోగిరోజున ఇంటిముందర మంటవేస్తే ఇంటిలో ఉండేదారిద్ర్య దేవతను తరిమినట్లేనని మన నమ్మకం. ఈ భోగిపండుగనాడు సంబరమంతా పిల్లలదే. తెల్లవారుజామున భోగిమంటలు వేయటం, సాయంత్రం భోగిపండ్లు పోయించుకోవడంతో పిల్లలు హుషారుగా ఉంటారు. "భగ" అనే పదం నుంచి భోగి అన్నమాట పుట్టిందని చెబుతారు." భగ "అంటే 'మంటలు' లేదా 'వేడి'ని పుట్టించడం అనిఅర్థం. ఈ భోగిరోజు సాయంత్రం పిల్లలకు పోసే భోగిపళ్ళు పోస్తూ చిన్న పిల్లలను సాక్షాత్తు శ్రీమన్నారాయణుడినిగా భావిస్తారు. రేగిపళ్ళను సంస్కృతంలో బదరీఫలం అంటారు. భోగిపళ్ళలో చేమంతి, బంతిపూరేకలు అక్షింతలు చిల్లరనాణేలు కలిపి పిల్లల తలపై పోస్తారు. 'భుగ్' అనే సంస్కృత పదంనుండి భోగి అనేపదం వచ్చింది. భోగం అంటే సుఖం పూర్వం ఈరోజున శ్రీరంగనాథస్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని దీనికి సంకేతంగా భోగిపండగ ఆచరణలోకి వచ్చిందని పురాణ గాథ. అయితే చాలామంది భావించే విధంగా భోగిమంటలు వెచ్చదనం కోసం మాత్రమే కాదు ఆరోగ్యం కోసం కూడా. ధనుర్మాసంనెలంతా ఇంటిముందు ఆవుపేడతో పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈభోగి మంటలలో వాడుతారు. దేశి ఆవుపేడ పిడకలని కాల్చడం వలన గాలిశుద్ధి అవుతుంది. సుక్ష్మక్రిములు నశిస్తాయి. భోగిమంటలు పెద్దవిగా రావడానికి అందులో రావి, మామిడి, మేడి మొదలైన ఔషధచెట్ల బెరళ్ల వేస్తారు. అవి కాలడానికి ఆవు నెయ్యిని జోడిస్తారు. ఈ ఔషధ మూలికలు ఆవునెయ్యి ఆవు పిడకలని కలిపి కాల్చడం వలన విడుదలయ్యే గాలి అతి శక్తివంతమైంది. మన శరీరంలోని 72వేల నాడులలోకి ప్రవేశించి శరీరాన్ని శుభ్ర పరుస్తుంది. దీనితో భోగి మంటల్లో పాల్గొనే సాంప్రదాయంవల్ల వచ్చే గాలి అందరికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఇక ఆధ్యాత్మిక పరంగా ఈభోగి మంటలను అగ్నిదేవుడికి ఆరాధనగా పరిగణిస్తారు. వాస్తవానికి భోగి మంటల్లో కాల్చాల్సింది పాత వస్తువులని కాదు మనలోని పనికిరాని అలవాట్లు, చెడు లక్షణాలు. అప్పుడే మనకున్న పీడ పోయి మానసిక ఆరోగ్యం, విజయాలువస్తాయి అనేఅర్థం ఈ భోగి మంటల వెనుకఉంది. ఈ భోగి రోజున మొదలయ్యే పెద్దపండుగలో అరిసెలు నువ్వుల లడ్డు జంతికలు చక్కలతోపాటు రకరకాల పిండి వంటలతో మన ఇరు రాష్ట్రాలలోని తెలుగువారు ఎంతో ఆనందంగా చేసుకునే ఈ భోగి పండుగతో మూడు రోజుల పెద్ద పండుగ ప్రారంభం అవుతుంది.